VISALAANDHRA, VIJAYAWAD-4. Phone 376 * * * Regd No. H-203

విశాలాంధ్ర

701812

సంపుటి 14 సంచిక 214] విజయవాడ • 20-10-1964 మంగళవారం [6 పేజీలు 7 పై

ఒలింపిక్ హాకీ పోటీలో భారతదేశం సెమీ ఫైనల్సుకు రాక

టోకియో, అక్టోబరు 19

ఒలింపిక్ హాకీ పోటీల్లో భారతదేశం నేటి సాయంత్రం హాలెండును ఓడించి సెమీఫైనల్స్ చేరుకున్నది. భారతదేశంతో పాటు పాకిస్తాన్, ఆస్ట్రేలియా, స్పెయిన్‌లు కూడా సెమీఫైనల్స్‌లో ప్రవేశించాయి.

ముగ్గురు అంతరిక్ష యాత్రికులకు సోవియట్ నాయకుల ఘనస్వాగతం

మాస్కో, అక్టోబరు 19

వోదనీ నౌకలో ఒకేసారి అంతరిక్షంలో విహరించిన ముగురు యాత్రికులకు స్వాగతం యివ్వడానికి నేడు సోవియట్ నూతన ప్రధాని కోసిగిన్, పార్టీ కార్యదర్శి బ్రెజ్నెవ్‌లు వాంకోవర్ విమానాశ్రయానికి వెళ్ళారు. విమానాశ్రయంనుండి రెడ్ స్క్వేర్ వరకు ఉన్న 20 మైళ్ళ పొడవునా అసంఖ్యాకమైన ప్రజలు వీరికి జే జే లర్పించారు.

మద్రాసు నగరంలో విషమరూపందాల్చిన ఆహారధాన్యాల కొరత

బియ్యం దుకాణాల ఎదుట బారులుతీరి రోజల్లా పడిగాపులుకాస్తూన్న జనసమూహాలు

గుంతకల్లు, గుత్తిలో తిండిగింజల కటకట

రాష్ట్ర ఆహారమంత్రికి శ్రీ ఆదినారాయణరెడ్డిలేఖ

అనంతపురం, అక్టోబరు 18

గుంతకల్లు, గుత్తి పట్టణాలలో ఆహార పరిస్థితి తీవ్ర ఆందోళన కల్గిస్తూవుంది. ఎలాంటి జాప్యమూ జరక్కుండా ఆ రెండు పట్టణాలకు ఆహారధాన్యాల సరఫరా జరిగితే తప్ప పరిస్థితి విషమించి, తీవ్రమైన సంఘటనలు జరగవచ్చునంటూ శాసన సభ్యులు, అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డికి ఒక లేఖ రాశారు.

నెల్లూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి ధాన్యం పంపే యేర్పాటు చేస్తున్నామని, గుంతకల్లు గోదాము నుండి కూడా ధాన్యం విడుదల అవుతుందని ఆహార మంత్రి, శ్రీ ఆదినారాయణరెడ్డి గారికి తంతివ్వాడా సమాధానమిచ్చారు.

శాసనసభ్యులు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బుడుకిట్లు పద్మావతి, శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి, శ్రీ గోపాలకృష్ణ, రామచంద్రరావు, హనుమంతప్ప, యస్. యస్. ఎం. నాయకులు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రభృతులు యోగ్యజిల్లా కలెక్టరును కలుసుకుని అనంతపురంలో చౌక ధాన్యందిపోల సంఖ్యను పెంచాల్సిన అవసరం గురించిచెప్పారు. ఆహారధాన్యాలపంపిణీకి కార్డులయిచ్చేయేర్పాటుచేస్తానని, వచ్చేవంటల కరకూ జిల్లాకు సబ్సిడీ బియ్యం సరఫరా ఫిషయిం ప్రభుత్వానికి రాస్తానని ఆయన వారికి హామీ యిచ్చారు.

తన పానుభూతిని తెలియజేస్తున్నది ప్రజలకు తిండి పెట్టలేనిప్రభుత్వంఅన్నారు వారిని కాల్చింది, కరువుకు కారకు యిన దొంగ విల్వదారులను వట్టి, పరిణాలుగులో కాల్చక, 'అన్నమో రామచంద్రా' యని బజారులో తిరిగే వారిని అనవసరంగా కాల్చి నలుగురి మరణానికి కారణమైంది. ఈ పరిస్థితిపై హైకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించాలనికోరి కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది".

అనంతపురం జిల్లా కమ్యూనిస్టు మహాసభల కల్యాణదుర్గంలో అక్టోబరు 29, 30, 31 తేదీలలో జరపాలని తీర్మానించడమైనది.

అనంతపురం తాలూకా మహాసభలు అక్టోబరు 25, 26 తేదీలలోను, తాడిపత్రి తాలూకా మహాసభ అక్టోబరు 19, 20 తేదీలలోను, పెనుగొండ తాలూకా మహాసభను అక్టోబరు 22, 23 తేదీలలో బుక్కపట్టణంలోను జరుపు నిర్ణయించడమైనది.

గుత్తి, ఉరవకొండ ప్రాంత కమిటీలను ఒకటిగా కలిపి తాలూకా కమిటీగా ఏర్పాటు చేస్తూ గుంతకల్లులో అక్టోబరు 22, 23 తేదీలలో మహాసభను జరుపాలని కూడ తీర్మానించడమైనది. (వి. వి.)

తిండి గింజల కోసం గుంతకల్లు రెల్వే ఉద్యోగుల ఇక్కట్లు

రైల్వే ఉపమంత్రికి మెమోరాండం అందచేత

గుంతకల్, అక్టోబరు 18

గుంతకల్లులో తిండిగింజలు కొరత ఇంకా తీవ్రంగానేవుంది. రైల్వే ఉద్యోగులు గిడ్డంగింజలు సంపాదించుకొనడానికి తమ ఉద్యోగ బాధ్యతలను వదలి పేని చౌక దుకాణాల ముందు రాత్రింబవళ్ళు పడిగాపులు పడవలసిన దుర్భరపరిస్థితి ఏర్పడింది. గత రాత్రినుండి వారు బియ్యం సంపాదించుకొనడంకోసం నగరంలోని చౌకదుకాణాలముందు క్యూలో నిల్చొని ఉన్నారు. ఈ విరమైన పరిస్థితి మూలంగా తమపై ఆధారపడినవారు తాము ఆకలితో నకనకలాడి పోతున్నందువల్ల పామర్థ్యం దెబ్బతిని రైల్వేపనికి విఘాతం కల్గుతుందని తెలియజేస్తూ దక్షిణభారత రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ తరఫున రైల్వే ఉపమంత్రి శ్రీ సంతానానికి మెమోరాండం అందజేశారు.

డివిజన్ సెక్రటరీ కె. రాజారావు నాయకత్వాన శ్రీయుతులు పి. నారాయణస్వామి, ఈశ్వరయ్య, రామలింగారెడ్డి, ఉపమంత్రికి మెమోరాండాన్ని అందజేస్తూ బియ్యంకోసం ఉద్యోగులు అనుభవిస్తున్న ఇక్కట్లనుగురించి తెలియజేశారు. ద్వితీయ ప్రపంచయుద్ధకాలంలో ఉద్యోగుల నిమిత్తం పబ్లిక్‌రేట్లకు ధాన్యం దుకాణాలను నిర్వహించిన విధంగానే నేడు కూడా నిర్వహించాలని వారు తమ మెమోరాండంలో రైల్వే మంత్రిని కోరారు.

గుంతకల్ కాల్వులపై న్యాయ విచారణం అవసరం

అనంతపురం జిల్లా కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

అనంతపురం, అక్టోబరు 18

అన్నార్తులైన ప్రజలపై నిష్కారణంగా, అమానుషంగా కాల్పులు సాగించి నలుగురి మృతికి కారణమైన గుంతకల్ కాల్వులపై న్యాయ విచారణ జరిపించాలని అనంతపురంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

కార్యవర్గం ఈ విషయమై ఆమోదించిన తీర్మానంలో ఇలా వుంది.

"గుంతకల్లు పోలీసు కాల్పులలో మరణించిన వారికి తుదిజోహార్లు తెలియచేస్తున్నది. వారి కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేస్తున్నది ప్రజలకు తిండి పెట్టలేనిప్రభుత్వంఅన్నార్తులయిన వారిని కాల్చింది, కరువుకు కారకు యిన దొంగ విల్వదారులను వట్టి, పరిణాలుగులో కాల్చక, 'అన్నమో రామచంద్రా' యని బజారులో తిరిగే వారిని అనవసరంగా కాల్చి నలుగురి మరణానికి కారణమైంది. ఈ పరిస్థితిపై హైకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించాలనికోరి కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది".

అనంతపురం జిల్లా కమ్యూనిస్టు మహాసభల కల్యాణదుర్గంలో అక్టోబరు 29, 30, 31 తేదీలలో జరపాలని తీర్మానించడమైనది.

అనంతపురం తాలూకా మహాసభలు అక్టోబరు 25, 26 తేదీలలోను, తాడిపత్రి తాలూకా మహాసభ అక్టోబరు 19, 20 తేదీలలోను, పెనుగొండ తాలూకా మహాసభను అక్టోబరు 22, 23 తేదీలలో బుక్కపట్టణంలోను జరుపు నిర్ణయించడమైనది.

గుత్తి, ఉరవకొండ ప్రాంత కమిటీలను ఒకటిగా కలిపి తాలూకా కమిటీగా ఏర్పాటు చేస్తూ గుంతకల్లులో అక్టోబరు 22, 23 తేదీలలో మహాసభను జరుపాలని కూడ తీర్మానించడమైనది. (వి. వి.)

కోసిగిన్‌కు జాన్సన్ సందేశం

వాషింగ్టన్, అక్టోబరు 18

ప్రపంచ శాంతిని కాపాడటంలో మన ఉభయదేశాల మీద పెద్ద బాధ్యతగలదని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ సోవియట్ యూనియన్ నూతన ప్రధాని అలెక్సేకోసిగిన్‌కు ఒక సందేశం పంపారు.

కృశ్చేవ్ పదవీ విరమణ తీరు

ఇటలీ పార్టీకార్యదర్శి విమర్శ

మిలాన్, అక్టోబరు 18

కృశ్చేవ్ పదవీ విరమణ జరిగిన తీరు వల్ల ఇటలీ కమ్యూనిస్టులు "ఆందోళన, విమర్శ" వ్యక్తంచేస్తున్నారని ఇటలీ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ల్యూగీలోంగో మిలాన్‌లో నేడొక రాజకీయ సభలో ప్రసంగిస్తూ అన్నాడు.

సోవియట్ నాయకత్వాన్ని మార్చడంలో అవలంబించిన పద్ధతినిచూస్తే "పార్టీ నిర్మాణంలో లెనినిస్టు ప్రమాణాలను తిరిగి చేపట్టడం పట్ల, బ్రోయాటి తప్పిపోయేముందు రాసిన వ్యాసంలో పేర్కొన్న అభిప్రాయ ప్రకటన, పర్యా స్వాతంత్ర్యాలను కలిగిందడంవల్ల ప్రతి మనిషిన ఉన్నద"ని తెలియిస్తూందని కూడా ఆయన అన్నారని రాయిటర్ విలేకరి తెలుపుతున్నాడు.

జానోస్‌కాడార్ వ్యాఖ్య

వియన్నా, అక్టోబరు 18

పోలెండు పండర్యనను ముగించుకొని బుడాపెస్టు తిరిగి వచ్చిన హంగారీ ప్రధాని, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అయిన జానోస్‌కాడార్, కృశ్చేవ్ పదవీవిరమణను గురించి, ప్రతికా విలేకరులతో ప్రసంగిస్తూ, కృశ్చేవ్ అనుసరించిన రాజకీయ విధానాన్ని రూపొందించడంలో బ్రెజ్నెవ్, కోసిగిన్‌లు కూడా ఆయనతో పాటు "భాగస్వాములవీ, ఆ విధానానికి ప్రతినిధులుగా పేరుపొంది"న వారే అని అన్నారు.

"స్టాలిన్ వ్యక్తి పూజా విధానానికి వ్యతిరేకంగా పోరాటం సాగిందడంలోనూ, శాంతి సంరక్షణకై పోరాటంలోనూ కృశ్చేవ్ గొప్ప సుగుణాలను కనబరిచారు. శాంతికై ఆయన కృషిచేశారు"ని ఆయన అన్నారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన విభేదాలను 'సౌహార్ద వాతావరణంలో' పరిష్కరించు కోవాలని కూడా ఆయన అన్నారని హంగారీ వార్తాసంస్థ తెలిపింది.

ఇప్పుడున్న పద్ధాలుగు సోషలిస్టుదేశాలూ "ప్రధానమైన శాంతికై" కాబట్టి ఈ దేశాల మధ్య ఐక్యత యావత్తు ప్రపంచ ప్రయోజనాలకు దోహదకరమని ఆయన అన్నాడు.

"ఐక్యతకై కృషిచేస్తాము అని అనడంలో ప్రధానంగా సోవియట్‌తో ఐక్యత అనేదే మా ఉద్దేశం. మహత్తరమైన మన సోషలిస్టు దేశాల కుటుంబంలోని తొలిదేశంపట్లా, అది మరింతబలపడాలి."అని ఆయన ఉద్ఘాటించాడు.

లండన్ అబ్జర్వర్ వ్యాఖ్య

లండన్, అక్టోబరు 18

కృశ్చేవ్ పదవీ విరమణ చేయడంతో

(మిగతా 5 వ పేజీలో)

కోయంబత్తూరులో 7 గురి అరెస్టు

కోయంబత్తూరు, అక్టోబరు 18

పోలీసు నివాసగృహాలపైనా, వి-1 పోలీసు స్టేషన్ మీద నిన్న రాళ్లదుర్వారని ఆరోపణపై నేటి ఉదయం 7 గురిని పోలీసులు అరెస్టు చేశారు.

గతరాత్రి నగరంలోని వి-1 పోలీసుస్టేషన్ ఎదుట పోలీసు కాల్పుల పరిశరంగా మాజీ సబ్ ఇన్‌స్పెక్టరు దనిపోయినట్లు, మృత దేహాన్ని ఏరికీలించిన కోయంబత్తూరు కాలుంట్ కలెక్టరు రికార్డు చేశారు.

ఆ దుర్ఘటనపై విచారణ జరిపేందుకు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యస్. వి. అరుల్ రేపు ఉదయం ఇక్కడకు రానున్నారని తెలుస్తుంది.

నేటి వరకు మరల ఎట్టి దుర్సంఘటనలు జరగలేదని పోలీస్ డివ్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రకటించారు. పేలం జిల్లా మండే రెండు పోలీసు పటాలాలు రక్షణ చర్యల నిమిత్తం నేడిక్కడకు చేరాయి.

మాజీ సబ్-ఇన్‌స్పెక్టరు మృతదేహం

కోయంబత్తూరు, అక్టోబరు 18

గత రాత్రి కోయంబత్తూరులో జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన మాజీ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు మృతదేహాన్ని పోలీస్‌వ్యాన్‌లో సేలం తీసుకొనిపోయారు.

కోయంబత్తూర్ కాల్పులకు నిరసనగా శాసనసభనుండి ప్రతిపక్షాల వాకౌటు

మద్రాసు, అక్టోబరు 19

మద్రాసు నగరంలో ఆహార పరిస్థితి అతి తీవ్రరూపం దరిస్తున్నది. నగరంలోని సహకార డిపోల ఎదుట, అనుమతించబడిన అమ్మకందారుల దుకాణాల యెదుట ప్రజలు పొడుగాటి క్యూలలో నిలబడి ఉన్నారు. కొన్ని వార్డులలో పోలీసులు లాఠీచార్జీలు చేశారనే వార్తలు వెలువడ్డాయి. అధికారులు వాటిని నిరాకరించారు.

నగరంలోని ఆహారపరిస్థితిని పర్యించాలంటూ శాసనసభలో, డి. యం. కె సభ్యులు, కమ్యూనిస్టు సభ్యులు, రెండు వాయిదా తీర్మానాలను ప్రవేశ పెట్టారు. స్పీకర్ వానిని నిరాకరించారు. అంతకు ముందు కోయంబత్తూరు పోలీసు కాల్పులపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలకు స్పీకర్ అనుమతి నిరాకరించడంతో ప్రతిపక్ష సభ్యులందరూ శాసనసభనుండి వాకౌట్ చేశారు.

మద్రాసునగరంలో నేడు తిండిగింజలకరువు తీవ్రరూపం దరించింది. దుకాణాల యెదుట పొడుగాటి క్యూ లున్నవి. ఒక్కొక్కరికి రోజుకు రెండు పిలర్ల బియ్యంమాత్రం అమ్మాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. కాని ఆ సరుకు కూడా సరకక, చాలామంది ప్రజలు నిరాశతో తిరిగి వెళ్ళిపోతున్నారు.

కొన్ని వార్డులలో ప్రజలపై పోలీసులు లాఠీలను ప్రయోగించారనే వార్తలను అధికారులు నిరాకరించారు.

కొన్ని దుకాణాలు ఈరోజు అసలు తెరవనే లేదు.

ట్రిప్లికేన్ అర్బన్ సహకారసంఘ ప్రతినిధి ఒకరు ఇలా అన్నారు. 'ప్రభుత్వం మూడు లేక నాలుగురోజుల కవసరమైన సరుకును మాత్రమే మాకు అదజేస్తున్నది. కనుక ప్రజలకు వారంరోజులు పొడుగునా సరుకు అమ్మలేక పోతున్నాము".

ఈ స్థానిక నగరంలో విపర ప్రాంతాలలో 33 డిపో లున్నాయి.

వాయిదా తీర్మానాలు

మద్రాసులో ఆహార పరిస్థితిని, ప్రజలపై పోలీసుల లాఠీ చార్జీలను దర్శించాలని ఇద్దరు డి. యం. కె. సభ్యులు నేడు శాసనసభలో ఒక వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

కంజాపురం జిల్లాలో బుధవైపు వంట బాగా పండినప్పటికి ఉత్పత్తిదారులకు ప్రభుత్వం నరసమైన ధరలు ప్రకటించినప్పటికీ వ్యాపారస్తులు పై ధరలకు సరుకు కొనుగోలుచేయనందున సరుకు పెద్ద ఎత్తున విల్వ ఉండిపోయిందన్న విషయం దర్శించాలని మరొక వాయిదా తీర్మానం ప్రతిపాదించారు.

స్పీకర్ రెండు వాయిదా తీర్మానాలనూ త్రోసివేశారు. ముఖ్యమంత్రి భక్తవత్సలం ఆ సందర్భంలో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ప్రభుత్వం నిర్ణయించిన ధరలు వర్తకులకు న్యాయమైన లాభం ఇస్తున్నాయి. బదా వారు ఎక్కువలాభం కావాలంటున్నారు కనుక వారు సరుకును కొనకుండా సహాయ నిరాకరణ చేస్తున్నారు. సహకార సంఘాలకు సరుకు కొనడానికి తగినంత డబ్బు లేదు.

కనుక నిజాయితీగల వర్తకులను ఎన్నిక చేసి, వారిచే సరుకు కొనుగోలు చేయించాలని, సహకార సంఘాలకు ఎక్కువ డబ్బుమంజూరు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది."అని భక్తవత్సలం అన్నారు.

"మద్రాసు నగరంలో పొడుగాటి క్యూలు, చౌకడిపోల ఎదుట మాత్రమే ఉన్నాయి. ప్రైవేటు వర్తకులకు కూడా తగినంత సరుకు ఇవ్వాలని, మద్రాసు నగరానికి తగినంత మేరకైనా ధాన్యాన్ని అందచేయాలని కోరుతున్నాను. ఇప్పుడు నగరంలో ఒక్కరోజుకు సరిపడా ధాన్యం నిల్వలు ఉన్నాయి. ఇప్పుడు ఇతర ప్రాంతాలనుండి ధాన్యం రవాణా జరుగుతున్నది

తటస్థ విదానానికి సామ్రాజ్యవాద వ్యతిరేకత మూలమని కైరో సభ స్పష్టీకరణ

జాతీయ సమైక్యత

నేడు జాతీయ సమైక్యతా దినం

"దేశ పటిష్ఠతకూ, సమైక్యానికి స్థిర నిశ్చయముతో కృషి చేస్తానని" ప్రతి భారతీయుడు దీక్షాధారణ చేసే రోజది.

పాకిస్తాన్ భారతదేశంపై నిరంతరం కవ్వింపు చర్యలు సాగిస్తూనే ఉన్నది. నాగా తిరుగుబాటు దారులతో రాజీ సంప్రతింపులు ఇంకా జయప్రదం కాలేదు. చైనాతో ఏర్పడిన సరిహద్దు వివాదమూ పరిష్కారం కాలేదు.

ఈ కారణాల దృష్ట్యా దేశ రక్షణను బలపరుచుకోవలసిన అవసరం ఎంతో ఉన్నమాట నిజం.

ఇటీవల సోవియట్ యూనియన్‌తో భారతప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ఫలితంగా, మిగ్ విమానాల కర్మాగారం, కొన్ని మిగ్ విమానాలు, తేలికరకం టాంకులు, మనకు లభించాయి. భారత రక్షణ శక్తి పటిష్ఠంకావటానికివి ఇవిఎంతో తోడ్పడగలవు.

కాని దేశ సమైక్యత పంఫీ భావాలు, కేవలం రక్షణశక్తిపాటవం మీదనే ఆధారపడిలేవు. దేశ ఆర్థిక పటిష్ఠత, సమైక్యతకు అత్యవసరం.

ఈ దృష్ట్యా, నేడు దేశమంతటా ప్రజలను వేధిస్తున్న తిండి గింజల కొరత, దేశ సమైక్యతకు తీవ్రమైన విఘాతం కలిగించేశక్తి.

గతమూడు నాలుగు నెలలుగా, దేశంలో రోజురోజుకు ఆహార సంక్షోభం తీవ్రమౌతున్నది. దక్షిణాది రాష్ట్రాల మధ్య ధాన్యం రవాణా నిషేధాలను జూలై లో ప్రభుత్వం తొలగించింది. వివిధరాష్ట్రాల మధ్య ధాన్యం రవాణాను ప్రభుత్వమే నిర్వహించాలనే నిర్ణయం ఇటీవలనే జరిగింది. జనవరినుండి ధాన్య వ్యాపార కార్పొరేషన్ నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

కాని ఈ చర్యలేవీ, సంక్షోభాన్ని పరిష్కరించలేకపోయాయి. పైపెచ్చు పరిస్థితి రోజురోజుకు విషమిస్తున్నది.

దొంగ నిల్వదారులు, సరుకును దాచివేసి ఎక్కువ రేట్లకు అహార సంక్షోభాన్ని కల్పిస్తున్నారు. దొంగ నిల్వలను బైటికి తియటానికి ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోక పోగా, అన్నార్తులపై తుపాకులను కాలుస్తున్నది.

కోయంబత్తూరులో తిండిగింజల కొరతకై గుమికూడిన ప్రదర్శకులపై కాల్పుల ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడు. ఆంధ్రలో గత నెలలో గుంటకల్లులోనూ, మార్కాపురం లోనూ పోలీసు కాల్పులు జరిగాయి

ప్రతి నగరంలోనూ, పట్టణం లోనూ ప్రజలు ఈ పూట ఎలా గడుస్తుందా అనే ఆందోళనతో రోజులు గడుపుతున్నారంటే అతిశయోక్తి కాదు.

ఈ వాతావరణం జాతీయ సమైక్యతా భావానికి దోహదకరం కాజాలదని స్పష్టం.

కనుక జాతీయ సమైక్యతా భావాన్ని ప్రజలలో కల్పించటానికి వరదమ చర్యగా ప్రభుత్వం ప్రజలకు చౌకగా తిండిగింజలను అందించే బాధ్యతను స్వీకరించాలి.

కోటు ధాన్య వ్యాపారాన్ని ప్రభుత్వం జాతీయం చేయటం మినహా ఇందుకు మరో మార్గం లేదు. ఆ వ్యాపారం జయప్రదం కావాలంటే, బ్యాంకులన్నిటిని ప్రభుత్వం జాతీయం చేయాలి. బ్యాంకులిచ్చే అప్పులు ఆధారంగానే నిల్వదారులు సరుకును దాచిపెట్టగలుగుతున్నారు. కనుక బ్యాంకులను జాతీయం చేయటంతా, పైపేటు వ్యాపారస్తుల పోటీని ప్రభుత్వం తట్టుకోలేదు

ఈ రెండు చర్యలను ప్రభుత్వం వెంటనే తీసుకోవటం, జాతీయ సమైక్యతా కృషికి తోడ్పడే తక్షణచర్యలు ఈ చర్యలను తీసుకోకుండా జాతీయ సమైక్యతను గురించి చెప్పే కబుర్లు చేసే ప్రసంగాలుగాలు నిరర్థకాలు.

శ్రీరమేశ్ చంద్ర

యుద్ధానికీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, శాంతి జాతీయ స్వాతంత్ర్యాల కోసం తటస్థ విదానం ఒక మహత్తర శక్తిగా కృషి చేస్తూంది. ఈనాడు తటస్థవిధానం కాలా నిలబడి. నూతన చరిత్రనే సృష్టిస్తూంది. ప్రతిసమిషం, ప్రతిసమస్యమీదా దానికి గణనలోకి తీసుకు రాపలసే వస్తూంది. గతవారం కైరోలోజరిగిన తటస్థ దేశాల ప్రభుత్వాధినేతల మహాసభయొక్క ఫలితాలు అవి.

మహాసభ ప్రారంభమైనప్పుడు సామ్రాజ్యవాదులు అపహేళన చేశారు. ఒక ఆకుకు అందని, పోకకు పొందని జనం ఏకంకావడ మేమిటనివారంతా వెక్కిరించారు.

సామ్రాజ్యవాదులు అ మహాసభను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించారు. ప్రారంభంలోనే దానిని గందరగోళంలో పెట్టడానికై వారు రకరకంబంటు షోంబేను సభకు లోలేను. మాటమాటను పెద్దగా పెంచి, ఐక్యతకదో అడ్డుగోడ అన్నట్లు చూపించారు. చిన్న దృష్టాంతాను భూతద్దంలో దీరికలుగా కనబరిచారు.

కాని, వారి ఆశలు విఫలమైనాయి. ఇంకా సమావేశం చేసిన ప్రకటనలోని సామ్రాజ్యవాద ధోరణిని, దాచిదేముందిలే అన్నట్లు చులకనచేయ సాగేను, ఏపాటి చిన్నాభిప్రాయం వినిపించినా ఆ సమస్యలను కార్యక్రమంలోకి దూర్చడానికి పూనుకొన్నారు.

సామ్రాజ్యవాదుల వైఫల్యం

కాని, కైరోలో సమావేశమయిన నాయకులు అడుగడుగునా సామ్రాజ్యవాదుల్ని గడిమేశారు. అంతర్జాతీయ సమస్యలన్నింటి మీదా తమందరిదీ ఏకాభిప్రాయం కాదని వారే ప్రకటించారు. అత్యంత అనిమ రూపంలో వున్నది మొదలు అత్యాధునిక రూపం వరకు అనేక దశలలో వున్న ప్రభుత్వవ్యవస్థలు ఆదేశాలలో వున్నాయి. భారతా ప్రపంచంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చినవారు. వారినసమస్యలు విభిన్నం.

అయినప్పటికి బరాసలో సగానికైగా నాయకత్వం మారే నన్నారు. కైరోలో సమావేశమయిన మేము 58 దేశాలవారమూ (11 దేశాలు ప్రేక్షకులు) మానవజాతిని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలమీదనూ, విదేశాంగ విధానంవంటి ముఖ్య విషయాలమీదనూ ఏకమయి వున్నామని అన్నారు.

బెల్గ్రేడ్‌లో జరిగిన మొదటి తటస్థ మహాసభ కన్న ఇదిపెద్దముందడగు వేసింది. పక్షాల సంఖ్య పెరగడమే కాదు. అసలు మహాసభ కొనసాగిన పద్ధతే అంతకన్న ఉన్నతస్థాయిలో వుంది. సామ్రాజ్యవాద వ్యతిరేకత హెచ్చుగా ప్రదర్శితమైంది. శాంతియుత సహజీవనాన్ని, నిరాయుధీకరణనూ గట్టిగా సమర్థించింది.

కైరో సమావేశంనాటికే తటస్థ విధానం పరిపక్వతకు వచ్చింది. అది సామ్రాజ్యవాద వ్యతిరేక కవచాన్ని ధరించింది. శాంతి, స్వాతంత్ర్యాలకై కృషి చేస్తున్న ప్రపంచ మహాశక్తులలో అదొకటి అయింది.

గతంలో కనిపించిన సందిగ్ధతా, తత్తరపాటూ మరిలేవు. సామ్రాజ్యవాదాన్నీ, వలస విధానాన్నీ, దాని రూపాలు ఏవయినా-దాని నన్నిటినీ విమర్శించేందుకూ, ఖండించేందుకూ ఇవ్వడు బెదురు కనబడకలేదు.

నైన్యశేంద్రాల విషయంలోగానీంది, వియత్నాం, సైప్రస్, హ్యూదా, కాంగోవంటి దేశాలలో సామ్రాజ్యవాదులు దురాక్రమణ జరపడం, శోక్యంకలిగించుకోవడం విషయంలోగానీంది, నిరాయుధీకరణ, అణుబాంబు పరీక్షల విషయంలోగానీంది, కైరో కార్యక్రమం నిర్దిష్టంగా, విస్పష్టంగా వుంది. నిరూపించబడిన దిశగా కార్యక్రమం నడవడానికై మార్గాన్ని పరిష్కృతం చేసింది.

ఆ సమావేశంలో పాల్గొంటున్న దేశాలలో నిశితరూపంలో సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తున్న దేశాలు చైనా నాయకుల వంతును కొనిరా ప్రయత్నిస్తున్నట్లు సామ్రాజ్యవాద వార్తాసంస్థలు ప్రచారం చేశాయి. ఇంకా చైనా నాయకులు తమ విచ్ఛిన్నకర వివిధవాద ధోరణులను తమకు దగ్గరకు వచ్చిన ఎన్నడిద్వారా చైనాసరే ప్రవేశపెట్టింద దానికి ప్రయత్నించారు.

సామ్రాజ్యవాదులలాగానే చైనా నాయకులు కూడా విచ్ఛిన్నకారులే. వీరి కలలు కలిగించడానికై ప్రయత్నించారు. కటువైన స్వానుభవంతో చైనా నాయకుల అతిజాతీయతనూ, విస్తరణవాదాన్నీ ప్రతిరోధించి పోరాడడంలో అగ్రభాగానదనిల్చున్న వారిని ఏకాకులను చేయడానికై ప్రయత్నించారు.

అయితే సమావేశం ముగిసేనాటికి చైనా పందా పూర్తిగా నిస్సహాయం అయిపోయింది. అణుపరీక్షల సమస్య మీదగాని, సరిహద్దు తగవాల విషయంలోగాని, చైనా వారి విస్తరణ ధోరణికి అస్కారం దొరకలేదు.

శాంతియుత సహజీవనం గురించి చైనా నాయకుల వివిధవాద వంతును సమావేశం అంగీకరించడానికి నిరాకరించినదానికి ఎంతో ప్రాముఖ్యం వుంది. మహాసభ శాంతియుత సహజీవనం శాంతిని కాపాడగలదని కైరో తీర్మానమైనది, ప్రాణవంతమైనది అని పేర్కొంది.

అంతేకాదు, శాంతియుత సహజీవన రూపం విజయం పొందడానికి బలపరిచాన, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి ఎంతో సన్నిహిత సంబంధం వున్నదని చూపించింది, అది దాలా సరియైనది.

సోవియట్ యూనియనుకూ తటస్థరాజ్యాలకూ మధ్య పెద్ద అగాధం సృష్టి చేయాలని సామ్రాజ్యవాదులూ, చైనా నాయకులూ ఆశించారు. కాని వారి మనోరథం సవలంబాలేదు. అంతేకాదు, కైరో విధానాలు తటస్థ సోవియట్ యూనియన్‌తోనూ ఇతర సోషలిస్టుదేశాలతోనూ తటస్థ రాజ్యాలకు శాంతి, జాతీయ స్వాతంత్ర్యాలకై జరిపే పోరాటాలలో సన్నిహిత సంబంధాలు కొనసాగడానికి మార్గం సుగమం చేశాయి

సామ్రాజ్యవాద దేశాలకూ సోవియటు యూనియనుకూ కూడ సమానమైన దూరంలో వుండాలనే విధానాన్ని తటస్థ రాజ్యాలు అనుసరించడం లేదని కైరో మహాసభ స్పష్టం చేసింది. సామ్రాజ్యవాద మూయుద్ధమూ మీదకు తమ ఆయుధాలను సన్నద్ధం చేసుకోవడమే అక్కడ కనిపించింది

కైరో మహాసభ భారతదేశానికి ఎంతో ప్రధాన ప్రాముఖ్యం కలిగివుంది. మనదేశ విదేశ విధానాలను ఆ మహాసభ ప్రభావం నిర్ణయించి గతిపెట్టుంది. పండిట్ నెహ్రూ లేకుగమక మిగిలిన తటస్థ దేశాల సామ్రాజ్యవాద వ్యతిరేకతకు భారత దేశం బదాలు పెట్టింది- అని సామ్రాజ్యవాదులు ఎంతో ఆశపడ్డారు. అదంతా నిరవయోగమయింది.

సామ్రాజ్యవాదానికీ, యుద్ధానికీవ్యతిరేకంగా కైరో సమావేశం తీసుకొన్న అచ్చిరమైన అభిప్రాయాన్ని భారతదేశం పూర్తిగాబలపరచింది. భారతదేశంలో ప్రజాతంత్రోద్యమం ప్రభుత్వాన్ని అనుసరించవలసిందిగా కోరుతున్న దృఢమయిన సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్పథాన్నే కైరో సమావేశం అనేక సమస్యలపై లేసుకున్న నిర్ణయాలు బలపరుస్తున్నాయి.

క్యూబా, వియత్నాం, సైప్రస్, కాంగో, బ్రిటిష్ గయానా, దక్షిణ రొడీషియా మొదలయిన దేశాలలో సామ్రాజ్యవాదులు జోక్యం పెట్టుకోవడాన్నీ, తిష్టలు పాగిందడాన్నీ, ఒత్తిళులు తేవడాన్నీ వ్యతిరేకించిన సందర్భాలలో ఇవి స్పష్టమయ్యాయి. స్వాతంత్ర్యంకోసం పాగిస్తున్న నాయుధ పోరాటాలను బలపరచే విషయంలో అవి కనబడింది. ఇంకా అనేక సమస్యలమీద, ముఖ్యంగా నయావలస వాదం ఎచయంలో అవి మరి స్పష్టంగా కనబడింది.

కైరోలో తాను బలపరచిన ఏ అంశం మీదా భారత ప్రభుత్వం వెనుకంజ వేయకుండా చూడవలసిన బాధ్యత భారత ప్రజలమీదా భారత ప్రజాతంత్రోద్యమం మీదా వుంది.

సాంకేతర్గ పార్టీలోనూ, ప్రభుత్వోన్నతాధికార వరాలలోనూ వున్నవారేకాదు - దేశంలో వున్న అభివృద్ధి నిరోధకులూ సామ్రాజ్యవాదులూ కైరో ప్రకటనను తీర్మానాలనూ భారత ప్రభుత్వం అమలు జరపకుండా చేయడానికై ఎంతో వొత్తిడి తెస్తారు.

ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి ఈ ఒత్తిళులకు ఏ మాత్రం లొంగుబాటు చూపినా, వారు కైరో సమావేశపు ప్రధాన సారాంశాన్ని గ్రహించలేదనే అర్థం అవుతుంది.

విదేశాంగవిధాన రంగంలో కైరో సమావేశం భారత ప్రభుత్వానికి విస్తృతావకాశాలను చూపించింది. ప్రతి విషయంలోనూ నిర్దిష్టమైన రూపంలో చొరవ తీసుకొని కైరో నిర్ణయాలను మనం మాటవరసకుగాక మనస్ఫూర్తిగానే బలపరుస్తున్నామని నిరూపించుకోవాలి.

కైరోలో భారత ప్రతినిధివర్గం చేసిన పని మొత్తంమీద అమూల్యమైనది. కొన్ని ముఖ్యవిషయాలలో తప్పులే జరిగాయనుకోండి. తప్పుగా అంచనాలు వేసుకొన్నారు. కైరో సమావేశ స్వభావాన్ని సరిగ్గా అర్థం చేసుకోనూలేదనాలి. అయినా వారు మొత్తంమీద అమూల్యమైన కృషి చేశారు. గతంలో భారత దేశాని కున్న ప్రతిష్ఠను పటుకుబడినీ పునరుద్ధరించారు.

కైరో నిర్ణయాలను అమలుపరచడం దిశగా చొరవ తీసుకొని, అతివేగంగా అక్కడ పాటించిన విజయాలను స్థిరపరచుకోవాలి.

అణూయుద్ధాలూ లేవి అణ్వస్త్రాలను కూర్చుకోకుండా అటంకపరచేటందుకై జనరల్ అసెంబ్లీకి భారత ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడం చాలా అభినందనీయం.

కాని, ఆగ్నేయాసియాలోని ప్రమాదకేంద్రాలూ, కాంగో, క్యూబా, సైప్రస్ మొదలయిన వానివిగురించి ఆ విధంగానే చొరవ తీసుకోవడంమాటేమిటి?

దక్షిణాఫ్రికాలో స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రజలకూ, పోర్చుగీసు వలస ప్రజలకు సైనిక శిక్షణ ఇవ్వడానికీ, ఇతర విధాలుగా వస్తువులు సరఫరా చేయడానికీ భారత ప్రభుత్వం పెంటనే సన్నద్ధతను చూపాలని అందరూ వాంఛిస్తున్నారు. అంటే కైరో ఉత్తేజం అధికరపత్రాల పెట్టెలలో గాక ఢిల్లీలో నజీవంగానే వున్నదని అర్థం అవుతుంది.

ఆ దక్షిణ వియత్నామ్ మటనలపై భారత ప్రభుత్వం తీసుకొన్న విధానం మారాలని ప్రజాతంత్రవాదులు అందరూ వాంఛిస్తున్నారు.

సర్వసేక్షణ సంఘానికి అధ్యక్షదేశం కావడంవలన మనకో ప్రత్యేక బాధ్యత వుంది. ప్రత్యేకపాత్ర నిర్వహించవలసి వుంది. దురదృష్టవశాత్తూ మన దేశం ఆ పాత్రను తహం దరం లేదు. ఆ బాధ్యతలను నిర్వర్తించడం లేదు.

కైరో ఆశయాలను అనువర్తిం

(మిగతా 6 వ పేజీలో)

లేబర్ పార్టీ నూతన మంత్రివర్గం

మరో ఇద్దరు నియామకం

లండన్, అక్టోబరు 18

గైప్రస్‌లో గవర్నరుగానూ, బరాస లోని ధర్మకర్తృత్వ సంఘంలో బ్రిటిష్ ప్రతినిధిగానూ గతంలో వ్యవహరించిన సర్‌హ్యూగో ఫుట్ విదేశాంగ వ్యవహారాల సహాయక మంత్రిగా నేటిరాత్రి నియమింపబడ్డాడు.

బరాస లో బ్రిటిష్ శాశ్వత ప్రతినిధిగా సర్‌హ్యూ ఇకముందు వ్యవహరిస్తాడు.

సర్‌హ్యూ సోదరుడు, ప్రముఖ న్యాయవాదియైన డింగిల్‌ఫూట్ 'సొలిసిటర్ జనరల్'గా పేర్కొనబడ్డాడు.

మరో ప్రముఖ న్యాయవాది ఎల్విన్‌జోన్స్ అటార్నీజనరల్‌గా వ్యవహరిస్తున్నాడు. వీరిద్దరూ ప్రభుత్వ న్యాయవాదులుగా పనిచేస్తారు.

అన్నిటి కన్నా ఆశ్చర్యకరమైన విషయం రాయ్‌జెంకిన్స్ (44) వైమానిక శాఖామంత్రిగా నియమింపబడడం ఆర్థిక విషయాలలో గొప్ప వత్తిగా ఈయన పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాడు. అందువల్ల ఈయన వైమానిక శాఖ మంత్రిగా నియమింప బడకపోతే విరోధులు లెవరూ కానిందలేదు.

బ్రిటన్ వైమానిక పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి పరిశీలన జరిపించవలసినదిగా ఈయనను ప్రధానమంత్రి కోరినట్లు తెలుస్తుంది

ప్రభుత్వ కట్టుదాడు, వనులుశాఖ మంత్రిగా ఛార్లస్ పాన్సెల్ నియమింపబడ్డాడు.

ఆరోగ్యశాఖ మంత్రిగా కెన్నెత్ రాబిన్‌సన్ నియమింపబడ్డాడు.

జాతీయ బీమా, పింఛన్ల మంత్రిగా మిస్ మార్గరెట్ హర్విన్‌సన్‌ను ప్రధాని విల్సన్ నియమించాడు.

మిస్ హర్‌విన్‌సన్ (57) 1945 నుండి కామన్స్ సభలో సభ్యురాలుగా ఉంటున్నారు. ఈమె గతంలో పార్లమెంటులో ఉపాధ్యాయినిగా పనిచేసింది. ఈమె లేబర్ పార్టీ కార్యవర్గ సభ్యురాలు.

పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రిగా నియమింపబడ్డ కెన్నెత్ 1918నుండి లేబర్‌పార్టీసభ్యుడుగా వున్నాడు. ఈయన 1949 నుండి కామన్స్ సభలో సభ్యుడుగా వుంటున్నాడు. 'నాటో' పార్లమెంటు సభ్యుల సమావేశాలలో బ్రిటిష్ ప్రతినిధివర్గంలో సభ్యుడుగా కూడా వున్నాడు.

బిటన్ నూతనవిదేశాంగ మంత్రికి స్వరణ్ సింగ్ అభినందన సందేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 18

బ్రిటన్‌లో విదేశాంగ మంత్రిగా నియమింపబడిన పాట్రిక్‌గార్డన్ వాకర్‌కు భారతవిదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అభినందన సందేశం పంపారు.

ముమ్ముందు బ్రిటన్-భారత దేశాల మధ్య సహకార సంబంధాలు అభివృద్ధి చెంది పటిష్ఠం కాగలవనే దృఢవిశ్వాసాన్ని వం దేశంలో శ్రీ స్వరణ్‌సింగ్ వ్యక్తం చేశారు.

మద్రాసుకు సన్నబియ్యం సప్లై

హైదరాబాద్, అక్టోబరు 17

రెండువేల టన్నుల సన్నరకం బియ్యం మద్రాసుకు సప్లయిచేయడానికి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి దని రాష్ట్రఆహారశాఖ మంత్రి శ్రీ బలరామరెడ్డి తెలిపారు. మద్రాసు మంత్రి శ్రీమన్నాదియార్ వీరిని కలుసుకొని మద్రాసుకు బియ్యం రవాణాగురించి చర్చించారు.

నాగభూమి శాంతి సంప్రతింపులు

సవంబరు మొదటి వారంలో తిరిగి ప్రారంభం

కలకత్తా, అక్టోబరు 18

భారతప్రభుత్వ ప్రతినిధి వర్గానికి, అజ్ఞాత నాగనాయకులకు మధ్య షెడమాలో జరుగుతూవున్న శాంతి సంప్రతింపుల ఫలితంగా, నాగభూమి సమస్యకు అంతిమంగా ఒక సంతృప్తికరమైన పరిష్కారం కుదురుతుందని తనదాలా ఆశాజనకంగా వున్నానని, నాగభూమి శాంతి సంప్రతింపుల సంఘం సభ్యుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశాడు.

ప్రతినిధి వర్గాల మధ్య తిరిగి సవంబరు మొదటి వారంలో సంప్రతింపులు ప్రారంభమవుతాయి.

శ్రీ జయప్రకాశ్ నారాయణ, కోహిమా మంద ఇక్కడకు విన్న వచ్చారు.

తమ రాజకీయ సమస్యల పరిష్కారంలో అయుధాలు ఉపయోగించరాదని ఈ రెండు ప్రతినిధి వర్గాలు వచ్చిన ఒప్పందం ప్రకారం చూస్తే, ఒక సంతృప్తికరమైన పరిష్కార మార్గం సాధ్యమనేభావించవచ్చునని వీరన్నాడు.

అయితే ఈ ఒప్పందం ప్రకారం వెంటనే అజ్ఞాత నాగ నాయకులు తమ ఆయుధాలు ఒప్పగించి వేయాలనిగాని, కేంద్రప్రభుత్వం తన రక్షణ దళాలను ఉపసంహరించాలనిగాని దీని అర్థంకాదని వివరించాడు.

ఈ ఒప్పందానికి సంబంధించిన పనిని నాగాంతి సంఘానికి ఈ రెండు ప్రతినిధి వర్గాలు అప్పగించాయని వీరు చెప్పారు.

తిరిగి వీరి సంప్రతింపులు ప్రారంభమయ్యే సవంబరు మొదటివారానికి ముందుగా రెండు వైపులవారిలో చర్చించి శాంతి సంఘానికి వప్పగించిన పనిని పూర్తిచేయటం జరుగుతుందని తాను ఆశిస్తున్నానని వీరన్నాడు.

అనుకున్నదానికంటె మించి, ఈ శాంతి సంప్రదింపులలో అభివృద్ధి కనిపిస్తూవున్నదని వీరు తెలిపాడు.

నాగభూమి సమస్య విషయంలో ఒక పరిష్కారాన్ని సాధించటం అంత సులభమైనది కాదని, అనేక అపరోధాలను అధిగమించవలసి వున్నదని, కాని అంతిమంగా ఒక పరిష్కారమార్గం సాధించవచ్చునని తమ ఆశిస్తున్నానని వీరు తెలియజేశాడు.

విరవధికంగా సాగే ఈ హింసా ఉద్యమం వల్ల నాగభూమి సమస్య విషయంలో ఒక పరిష్కారాన్ని సాధించలేమని రెండు ప్రతినిధి వర్గాలు భావించడానికి కారణంగానే తమ ఆవిరగా ఆలంబనానికి కారణమని కూడ వీరన్నాడు.

అజ్ఞాతనాగ నాయకులు ఆయుధాలు విప్పుకు ఒప్పగించుకోవాలి విలేకరి అడిగిన ఒక ప్రశ్నకు, అజ్ఞాతనాగ నాయకులు వారి రక్షణలు తగిన ఏర్పాట్లు చేసుకున్న అనంతరం శాంతిసంఘానికి ఆయుధాలు అప్పగించుకారని శాంతి సంఘం కాస్తున్నట్లు వీరన్నాడు.

ఇప్పుడు అజయన షెడమాలో జరిగిన సంప్రదింపులలో యితర విషయాలు అలా వుంచి, మొట్టమొదట నాగభూమి మంది కేంద్ర ప్రభుత్వం తన రక్షణ దళాలను ఉపసంహరించాలని అజ్ఞాత నాగనాయకులు కోరారని, కాని నాగభూమి రాజకీయసమస్య విషయంలో ఒక పరిష్కారం కుదిరిన అనంతరం ఆ విధంగా ఉపసంహరించటం జరుగుతుందని ప్రభుత్వ ప్రతినిధివర్గంవారు చెప్పారని అప్పుడు శాంతి సంఘం సూచించిన విధంగా ఈ సమస్యను శాంతి సంఘానికి ఒప్పగించడం జరిగిందని వీరు తెలియజేశారు.

ఈ సంప్రతింపులలో వచ్చిన ఈ పరిణామం చాలా అభివృద్ధికరమైనదని కూడా వీరన్నారు.

ప్రధానం నుండి గూడ కేంద్ర ప్రభుత్వం యొక్క దృక్పథం స్పష్టంగానే వున్నదని, నాగప్రజలు భారతీయులే అగామని, భారతీయులైన ఈ నాగా ప్రజలలో ఏ ఒక వర్గంమీద కూడా ప్రభుత్వం పైచేయిని పుపయోగించటం తనకు ఇష్టంలేదని అది స్పష్టం చేస్తూవున్నదని అదృక్పథానికి అనుగుణంగానే అజ్ఞాతనాగ నాయకులు తమ ఆయుధాలను అప్పగించి వేసినట్లయితే, రక్షణ దళాలను, నాగభూమి రక్షణ దళాలనుండి పునఃసంహరించి, బయటినుండి వచ్చే బెదరింపులు నుండి దేశ సరిహద్దులను కాపాడే రక్షణ దళాలను వాటిని పుపయోగించటం జరుగుతుందని ప్రభుత్వ ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ పి. డి. గుణదేవియా స్పష్టీకరించారని వీరు తెలియజేశారు.

నాగ వర్గాలమధ్య ఐక్యత సాధించటం, సుస్థిర శాంతిని నాగభూమిలో స్థాపించటం అనేవి రెండు ముఖ్యవిషయాలని వీరుచెప్పారు.

అన్నిటి కంటే ముఖ్యంగా నాగ ప్రజలు శాంతిని కోరుకున్నారని, ఎవరు దీనికి అవాంతరం కలిగించినా, వారుసహించరని వీరన్నాడు.

ఈ వార్త రాత్రికి శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇక్కడ మంచి పాట్నా వెళుతున్నాడు. తరువాత వీరు వారణాసివెళ్లి అక్టోబరు 22 న ఢిల్లీ చేరుకుంటారు ఇక్కడ వీరు మూడు రోజులు వుంటారు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారు విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ని, ఇంకా కదిలకుల్ని కలుసుకొని ఈ నాగభూమి శాంతి సంప్రదింపుల పరిణతి గురించి వారితో చర్చిస్తారు.

పాకిస్తాన్ లెబనాన్ చెంప పెట్టు

బీరుట్, అక్టోబరు 18

లెబనాన్‌లో జరుగుతూన్న నాలుగవ అంతర్జాతీయ దళన చిత్రోత్సవంలో "కాశ్మీరకళి" అనే భారతీయ చిత్రాన్ని ప్రదర్శించకూడదని పాకిస్తాన్ తెలిపిన అభ్యర్థనను లెబనాన్ ప్రభుత్వం నిరాకరించింది.

బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ సాంఖ్యాయనశర్మ

శత జయంతి సందర్భంలో ప్రశంస

శ్రీ ఆచంట వెంకటరాయ సాంఖ్యాయనశర్మ శతజయంతి ఉత్సవాలు 19 వ తేదీన హైద్రాబాద్‌లో రవీంద్ర భారతిలో జరిగిన సందర్భంలో ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం.

సాంఖ్యాయనశర్మగారే.

తత్త్వ జిగీషత్త్వము - సాంప్రదాయిక హైందవ నాగరికతా పరిజ్ఞానము - పాశ్చాత్య మత, సాంఘిక సంస్కృతులు, రాజకీయ సాంఘికార్థికాది వ్యవస్థా నిరూపణ ఒకటి ఏమి సమస్త విషయములు యందు వీరు తమ బుద్ధిని ప్రసరింప జేసినారు.

జననము, వంశాదికము

శ్రీ సాంఖ్యాయనశర్మగా రార్వేల విమోగి శాఖా బ్రాహ్మణులు. వీరి పూర్వులు తూర్పు గోదావరి మండలమున అడంద గ్రామ వాస్తవ్యులగుటచే ఆ యూరిపేరింటిపేరైనది. వారిలో రెండు శతాబ్దుల క్రింద నొకరు విశాఖపట్టణ మండలమున నాగావళీ తీరమున, పేరంగి స్థావరముగ నేర్పరచుకొనిరి. శ్రీ శర్మగారు నరసాంబా దాసిరాజు దంపతులకు క్రీ.శ. 1884 అక్టోబరు నవీన సంప్రదాయము: నేడు నవ్యాంధ్ర సాహిత్యము, బహుముఖముగా విస్తరిల్లి యున్నదనుట యందరెరింగినదే. కాని నేడు నవ్యయుగ వైశాఖికనదగిన గురుజాడ అప్పారావుగారికి ముందుగానే అనగా క్రీ.శ. 1892 లోనే వీరు నవ్యపద్య వంకలనమును తెలుగు భాషలో వెలయించిరి. దానికి "ఆంధ్ర పద్యావళి" యని పేరు. ఇందలి యంశములు నవీనములగు రవివర్మ చిత్రపటములు, దాదాపాయి నౌరోజీ మున్నగు వానిని గూర్చినవి. దీనిని అద్యతనాంధ్ర బాల్యయమున విదియొక రచయితచేరచింపబడినదానిలో మొట్టమొదటి వంకలన గ్రంథమని చెప్పవచ్చును. ఇంకను దమత్కారపూరితములు, రసవంతములగు వీరి బాటువులును గలవు. "సంపు సంస్కరణ స్మరణము" వారి వ్యంగ్య రచనకొక దాటి వంశవృత్తాంతము కొంత గలదు.

నవీన సంప్రదాయము: నేడు నవ్యాంధ్ర సాహిత్యము, బహుముఖముగా విస్తరిల్లి యున్నదనుట యందరెరింగినదే. కాని నేడు నవ్యయుగ వైశాఖికనదగిన గురుజాడ అప్పారావుగారికి ముందుగానే అనగా క్రీ.శ. 1892 లోనే వీరు నవ్యపద్య వంకలనమును తెలుగు భాషలో వెలయించిరి. దానికి "ఆంధ్ర పద్యావళి" యని పేరు. ఇందలి యంశములు నవీనములగు రవివర్మ చిత్రపటములు, దాదాపాయి నౌరోజీ మున్నగు వానిని గూర్చినవి. దీనిని అద్యతనాంధ్ర బాల్యయమున విదియొక రచయితచేరచింపబడినదానిలో మొట్టమొదటి వంకలన గ్రంథమని చెప్పవచ్చును. ఇంకను దమత్కారపూరితములు, రసవంతములగు వీరి బాటువులును గలవు. "సంపు సంస్కరణ స్మరణము" వారి వ్యంగ్య రచనకొక

శ్రీ నిడుదవోలు వేంకటరావు

19 తేదీకి పరియగు రక్తాక్షి సంవత్సరాశ్వయుజ బహుళ పంచమి బుధవారమునాడు జన్మించిరి. వీరు బాల్యమునుండియు శుశ్రూషలగుటచేత క్రీ.శ. 1870 లో మిడిల్ స్కూలు పరీక్షలో చెన్నరాజవారి కంఠతను ప్రథములుగా సుత్తిపట్టిరి. ఆ వెనుక సంస్కృతాంధ్రములను స్వయంకృషి మూలముననే సాధించిరి. కాలక్రమమున వేదశాస్త్రాదులు యందు పండితి ప్రావీణ్యమును సంపాదించిరి.

కవితారచన

శతఘంటకవనము

శర్మగారికి తెలుగు కవిత్వ రచనమందు పాలకో యలవడినది. వారు బాల్యమున సంస్కృత బహువనంబము గడుపుచున్నప్పుడే దానికి తెలుగు నవ్యములు వ్రాసిరి. కాని యారచన గూడ వీరికి కవనము చెప్పుబవరిపాటియైనది. 1884 లో శతమంద కవనము అనగా శతావధానమును సాగించిరి. ఆ నాటి కింకను తిరువతి కవులు తమ యవధానము సాగింపలేదు. ఆ యవధాన పద్యములలో కొన్ని మాత్రమే లభించుచున్నవి.

సుదానిది. ఇది ప్రాచీన రీతిని వ్రాయబడిన పద్యకృతి. ఇది యముద్రితము, ఇందు వారి కీర్తికి మూల పొదమైనది కల్పలత పత్రిక. "కీర్తిని సాధయతి కల్పలతేవ విద్యా" అనునట్లుగా నీ పత్రిక పకల విజ్ఞాన సాధకముగా నుండెడిది. ఇందలి తీరికలన్నియు విద్యా వల్లిక, విజ్ఞాన వల్లిక, వినోద వల్లిక, సాహిత్యవల్లిక, చిరితవల్లిక, కవితావల్లిక యని వల్లికల పేరులతో నుండెడిది.

ఇందలి పరికల మూలమున వెంకట పార్వతీశ్వరకవులు వెలుగులోనికి వచ్చిరి. ఇది 1908 మొదలు రెండు మూడేండ్లు నడపబడినది. ఆ పిమ్మట క్రీ॥ శే॥ 1921 లో పునరుద్ధరించిరి. విశేషమేమనగా నీ పత్రికయందు దన

చర్చా వేదిక:

స్త్రీల వారసత్వహక్కు ఏరూపంలో, ఎంతవరకు అమలు జరుగుతోంది?

1956 లో చేయబడిన ఈ వారసత్వ చట్టం స్త్రీల జీవితాల్లో తీసుకొనివచ్చిన మార్పులు ఏమిటి?

స్త్రీ, పురుషులు సమానులేనని, వారి మధ్య జీవితంలో ఎటువంటి పాటించరాదని, భారత రాజ్యాంగ చట్టం 15 వ నిబంధన నిర్దేశ చుతూంది. సమాన న్యాయం, సమాన అవకాశాలు, సమానరక్షణ కల్గించాలని 14 వ నిబంధనలో ఉంది.

రాజ్యాంగ చట్టంలో ఉన్న ఈ హక్కులు వాస్తవ జీవితంలోఉన్నవా? అంటే ప్రభుత్వం చేసే అనేక చట్టాలు కాగితంపైననే ఉన్నట్లు ఈ సమానస్వత్వాలుకూడా కాగితం మీదనే ఉన్నవని చెప్పక తప్పదు.

అందులో ముఖ్యంగా స్త్రీల వారసత్వ హక్కు ఒకటి. 1956 హిందూ వారసత్వచట్టం ప్రకారం తొలిసారిగా కుమారులతోబాటు కుమార్తెలకు పరిమితంగా ఆస్తి హక్కు అభించింది.

హిందూకోడ్ బిల్లు

స్త్రీలకు వారసత్వహక్కుని, దత్తత చేసుకొనేహక్కు,వివాహవ్యవస్థలోపురుషులతోబాటు సమానహక్కులు యివ్వాలని దేశమంతటాస్త్రీలు, అభివృద్ధి కాముకులుచేసిన ఆందోళన ఫలితంగా హిందూ న్యాయ శాస్త్రాన్ని క్రోడీకరించడానికి కేంద్ర ప్రభుత్వం 1941 లో బి. ఎన్. రావు అధ్యక్షతను ఒక కమిటీని నియమించింది.

అంతకు ముందు 1937 లో చేయబడిన హిందూ స్త్రీల ఆస్తిహక్కు చట్టం ప్రకారం భర్తగాని కొడుకుగాని మరణిస్తే స్త్రీ జీవితాంతం ఆస్తిని అనుభవించే హక్కు మాత్రం ఏర్పడింది. అన్నపై దాన విక్రయాది అధికారాలు లేవు. దత్తత చేసుకొనే హక్కులేదు, ఆడపిల్లలు చట్టరీత్యా దత్తత చేసుకోవడే హక్కులేదు.

బి. ఎన్. రావు కమిటీ సమగ్రమైన హిందు కోడ్ బిల్లును 1947 నాటికి తయారుచేసింది కాని, దానిని పార్లమెంటులో దఫదఫాలుగా చట్టాలు చేయాలని నిర్ణయించారు. దేశంలోని భాందనులు, అభివృద్ధి నిరోధకులు పెట్టిన ఆటంకాలు ఇందుకు ఒక ప్రధానకారణం.

1955 లో హిందూ వివాహచట్టం ద్వారా స్త్రీలకు వివాహ వ్యవస్థలో అదివరకువున్న అనేక అవర్తతలు తొలగి పోయాయి.

1956 లో హిందూ వారసత్వం చట్టం ప్రకారం మొదటిసారిగా స్త్రీకి వారసురాలి అర్హత ఏర్పడింది. అయితే యిది కుటుంబ మొత్తం ఆస్తిలో కుమారునితోబాటు కుమార్తెకు సమాన భాగం పంచుకునే హక్కుకాదు. తండ్రి తదనంతరం తాయంటీ కుటుంబ ఆస్తిలో తండ్రివాటాకు వచ్చిన ఆస్తిలో అన్న దమ్ములతోబాటు కుమార్తెకూడా భాగస్తురాలవుతుంది.

మన దేశంలో ఎక్కువ ప్రాంతాలలో మితాక్షర న్యాయం అమలు జరుగుతూంది. బెంగాల్ తదితర ప్రాంతాలలో దాయభాగ న్యాయం ఉంది. మితాక్షర న్యాయం ప్రకారం జన్మతః పురుష సంతతి అందరికీ సమాన ఆస్తిహక్కు సంక్రమించుతుంది. దాయభాగంలో జ్యేష్ఠ కుమారునికి మాత్రమే ఆస్తి హక్కు ఉంది.

1956 హిందూ వారసత్వ చట్టం కుమార్తెకు, కుమారునితోబాటు జన్మతః ఆస్తిలో హక్కు యివ్వలేదు. కుమారునితో బాటు కుమార్తె కూడా సమాన వారసురాలు కాదు. అంటే స్త్రీ పురుషులు, ఆస్తి సంపాదనం సమస్య వచ్చేసరికి అవమానులే ఇది రాజ్యాంగచట్టం నిర్వచించిన సమాన హక్కులకు విరుద్ధమైనదే.

ఈ వివరాలను వదలి ప్రస్తుతాంశానికి వద్దాం. 1956 లో స్త్రీలకు తొలిసారిగా ఈ వారసత్వ హక్కువచ్చిన తరువాత స్త్రీల జీవితంలో వచ్చిన మార్పులు ఏమిటి పరిశీలించుదాం.

చట్టంవలన వచ్చిన మార్పులు

సంతతిలేకుండా భర్తదనిపోతే ఈవారసత్వ చట్టం వలన స్త్రీకి దాన విక్రయాది సంపూర్ణాధికారాలతో భర్త బాటాకు వచ్చే ఆస్తిపై హక్కు ఏర్పడింది. అవి భర్త కుటుంబంలో భర్త వాటా ఆస్తిని వంచి తీసుకొనే హక్కు స్త్రీకి లభించింది.

సంతతి లేకుండా స్త్రీలు వితంతులైనప్పుడు మనోవర్తితో జీవించే దుర్గతి, భర్తకుటుంబం వారు ఆస్తి వంచి యివ్వకపోతే కోర్టులచుట్టూ తిరిగే అవస్థ వితంతు స్త్రీలకు తప్పింది. 1937 చట్టంప్రకారం దాన, విక్రయాది అధికారాలు లేకుండా యావజ్జీవితం అనుభవించే హక్కు మాత్రమేఉంటే, యిప్పుడు ఆ అవర్తకూడా తొలగిపోయింది. వితంతువులు వివాహం చేసుకుంటే మొదటి భర్తద్వారా లభించిన ఆస్తి తిరిగి భర్త కుటుంబానికి పోయేది. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేదు. వితంతువు పునర్వివాహం చేసుకున్నా, మొదటిభర్త ద్వారా లభించిన ఆస్తి ఆమెకుఉంటుంది అంతేకాదు, భర్త తదనంతరం తనకు యిష్టం వచ్చిన వారిని దత్తత చేసుకోవచ్చును.

అందుచేత హిందూ వారసత్వం చట్టం వితంతు స్త్రీల దుఃఖ భాజన జీవితాన్నిదాలవరకు మార్చివేసిందనే చెప్పవచ్చు.

స్త్రీల విద్య, వివాహం

అవివాహిత స్త్రీల జీవితంలో ఈ చట్టం తీసుకొని వచ్చిన కొత్త మార్పులు ఏమిటి? కుటుంబ ఆస్తిలో, అంతలోను కాకపోయినా, తండ్రి వాటాకు వచ్చే ఆస్తిలోనైనా భాగం రావడంతో కుటుంబంలో ఆడపిల్లలకు అంతకు ముందుఉన్న తక్కువహోదా తొలగింది. కొడుకుతో సమాన హోదా కాకపోయినా "ఆడపిల్లకూడా హక్కుదారే" అనే నూతన భావం కుటుంబంలోని వారికి ఏర్పడింది. ఆడ పిల్లలకుకూడా ఒక ఆత్మవిశ్వాసం కల్గిందని చెప్పవచ్చు.

మనపిల్లలతోబాటు ఆడపిల్లలకుకూడా చదువులు చెప్పించడంలో అది వరకు "ఆడపిల్ల అత్తవారింటికి పోయేదిలే, దాని చదువుకు కూడా బద్దు ఎక్కడ భరించగలం? "అన్న స్థితిపోయి"పిల్లవాటాకు వచ్చేఆస్తితో ఎందుకు చదివించరాదు?" అనేమాట వచ్చింది. అంటే ఒకరకంగా కుమారుడు ఎంతో కుమార్తెకూడా అంతేనన్నభావంఏర్పడటానికి దోహదంఇచ్చింది. అయితే యిది కుటుంబంలో ఆడపిల్లల అవర్తతలు పూర్తిగా తొలగించలేదన్న మాట వాస్తవం. ఈ అవర్తతలు అనేక రూపంలో స్త్రీని వెన్నాడుతూనే ఉన్నాయి.

వివాహం – వరకట్నాలు

ఆడపిల్లకు చదువు చెప్పించి వివాహం చేయవలసి వచ్చేసరికి ఈ అవర్తత పూర్తిగా బైటపడుతూంది. ఆడపిల్ల "మైనస్" క్రింద, మగపిల్లవాడు "ప్లస్" క్రింద మారిపోతున్నారు.

మైనస్ అంటే కుటుంబ ఆస్తిని "మైనస్" చేసేవి (వట్టుకు పోయేది) ప్లస్ అంటే కుటుంబానికి ఆస్తిని (తీసుకొనివచ్చి) కలిపేవాడు మరో మాటల్లో కట్నం యివ్వడం కట్నం తీసుకోవడం!

సమాన వారసత్వ హక్కు ఎప్పుడైతే స్త్రీకి లభించలేదో అది ఇంకా స్త్రీ అసమానత్వాన్ని కొనసాగించుతనే ఉన్నట్లు దీని వలన స్పష్టమవుతుంది. కుమారునితోబాటు కుమార్తెకుకూడా ఎప్పుడైతే సమాన హక్కు ఏర్పడిందో, అప్పుడు కట్నం యిస్తేనే కాని వరుడు లభిండడనే దుస్థితి తొలగిపోవ దానికి అవకాశం ఏర్పడుతుంది. ఆమెవాటాకు వచ్చే ఆస్తితో ఆమె తననూతన కుటుంబంలో అడుగు పెడుతుంది.

కట్నాలక్రిందనే ఎక్కువ ముడుతోందా?

ఈ నాడు తెలుగుదేశంలో కొద్దిగానో గొప్పగానో ఆస్తిపాస్తులున్న కుటుంబాలలో సర్వసాధారణంగా అనుకునే మాటలివి. "ఆడపిల్లలకు ఆస్తి హక్కు ద్వారా ముట్టేదానికంటే చదువుకు పెట్టిన పెట్టుబడి, ఆ తర్వాత కట్నం పోసి వరుని కొనితేవడానికయ్యే పెట్టుబడి ఈ రెండూ కలిపితే ఎక్కువే ముడుతుంది" అని.

అయితే సమానవాటా ఆడపిల్లకు కూడా వంచిపెడతామనీ, వేరే వరకట్నం అంటూ యిచ్చేది లేదనీ తల్లి దండ్రులు అనరాదా? ఆ విధంగా అనడానికి ఎందుకు సిద్ధంకావడంలేదు? దానికి కారణం ఒకటే కనుపిస్తూంది. కుమార్తెకు కుటుంబ ఆస్తిలో దట్టరిత్యా సమాన హక్కు ఎప్పుడైతే లేదో – అప్పుడే ఆమెకు అవర్తత ఏర్పడటం, సమానురాలిగా చూడకపోవడం ప్రారంభ మవుతుంది. ఆడ పిల్లను 'మైనస్'గాచూచే మనస్తత్వానికి పునాది ఇక్కడే ఉంది.

అంటే దీనినిబట్టి ఒక విషయం స్పష్టమవుతుంది కట్నం ఇచ్చి ఎల్లగూడ పెళ్లి చేయాలి కనుక ఆస్తి వంచి యిచ్చేదేమిటి? అనే భావం ఏర్పడుతుంది. ఈ విధంగా వారసత్వ హక్కు చట్టం ఆదరణలో నిరర్థకమవుతూందని చెప్పవచ్చు.

అల్లుని కిచ్చే కట్నం – కుమార్తె ఆస్తి అవుతుందా?

మగపిల్లల విషయంలో వారు షేఉదులై, వివాహాలు కావడంతోనేకుటుంబ ఆస్తిలో తమ భాగాలు వంచుకొని విడిపోతున్నారు. తండ్రి వాటా మిగులుతూంది. తండ్రి తదనంతరం కదా కుమార్తెకు అందులోనుండి వాటా వచ్చేది? ఈ లోగావివాహం కావటం, అత్తవారింటికి వెళ్ళటం, ఆమెకు ఆస్తి అటూ ఏమీ లేక పోవడం, కట్నం, యిచ్చినా అది తర్వతేతి లోనో. కుటుంబం చేతులోనో ఉండిపోవడం తప్పితే ఆమెకు హక్కు క్రిందవున్న ఆస్తిగా అది ఉండబంలేదు ఆ నుచేత చివరకు ఆమెకు ఎరాధీనపు బ్రతుకు తప్పడంలేదు.

కొన్ని సందర్భాలలో పట్టిందిచారి ఆమ మాయిషీ క్రిందనే ఈ కట్నం దానకు పొలం-డబ్బు ఉండటంకూడా కద్దు.

అట్టి సందర్భాలలో ఆడపిల్లకు మరికొంత స్వాతంత్రం ఉండవచ్చు. అదికూడా అన్న దమ్ముల మంచితనంమీద ఆధారపడివుంటుంది.

ఏది ఏమైనా ఈనాటికీ ఆడపిల్లకు దట్టరీత్యా ఆస్తి వంపకం జరుగుతున్న సందర్భాలు తక్కువేనని నిస్సంశయంగా చెప్పవచ్చు. అందుకు కారణాలు ఏవైనా చెప్పవచ్చు. పాకులు ఎన్నైనా చూపవచ్చు. దట్టం దట్టం వలెనే ఉండటం, జరిగే పద్ధతి జరుగుతూనే ఉండటం ప్రధానంగా గమనించదగిన విషయం.

ఇందుకు కారణం ఒకటే. అది స్త్రీలకిచ్చిన ఆస్తి హక్కు అసమగ్రమైనదిగా ఉండటమే.

స్త్రీకి, పురుషునితో సమాన ఆస్తి హక్కు ఎప్పుడైతే ఏర్పడదో అంతవరకు కుటుంబంలో "మగపిల్లలు ఎక్కువ, ఆడపిల్లలు తక్కువ" అనేభావం తొలగదు.

"వస్, మైనస్"ల కున స్తత్వం పోదు, వరకట్నాల రూపంలో స్త్రీల అవమానకర ఎరిస్థితి, ఆర్థిక పరాధీనస్థితి తొలగదు.

సమాజంలో వ్యక్తిగత ఆస్తివిధానం కొనసాగినంతవరకు, ఈ వారసత్వ హక్కు సమస్య ఉండకతప్పదు. పోనిస్తు సమాజంలోనే ఈ వ్యక్తిగత ఆస్తి విధానము మారుతుంది, అంతవరకు స్త్రీ పురుషులకు సమాన వారసత్వహక్కు అమలు జరగాలి అల్లా అమలుజరిగినానాడే స్త్రీ పురుషుల మధ్య వివక్షత లేకుండా రాజ్యాంగ చట్టంలో పేర్కొన్న సమానత్వం నిస్తేజంకుతుంది. అందు కొరకు స్త్రీలు ఆందోళన చేయడం అవసరం.

'గ్రంథాలయ ప్రగతి'కి సమాచారం, చిత్రపటాలు

"ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘంవారు తమ స్వర్ణోత్సవమును పురస్కరించుకొని ప్రచురించుచున్న 'గ్రంథాలయ ప్రగతి' (నూతన భాగము)లో చేర్చుటకు దిగువ సమాచారము, ఫోటోలు అవసరముగ కావలెను. పాఠకులెవ్వరైనా తమకు తెలిసిన సమాచారమును తెలుపుచు కావలసిన ఫోటోలను 'కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, విజయవాడ-2' చిరునామాకు వెంటనే పంపినచో వారి కృతజ్ఞులమై యుందుము"ని ప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు వ్రాస్తున్నారు.

(1) శ్రీ తల్లావ్రగడ సూర్యనారాయణ రావుగారి జనన సంవత్సరము, రచనల వివరములు, (2) శ్రీ రాయసం వేంకటశివుడుగారు మరణించిన సంవత్సరము, (3) శ్రీ పింగళి వెంకటరామరెడ్డిగారి జీవిత సంగ్రహము, ఛాయా చిత్రము, (4) శ్రీ గురజాడ రామమూర్తిగారి, దుర్గా ప్రసాదరావుగారి ఛాయా చిత్రము, (5) శ్రీ కొండిపర్తి వీరభద్రాచార్యులుగారి ఛాయా చిత్రము, (6) వావిలికొలను వెంకటసుబ్బారావుగారి జన్మస్థానము, 30 ఏండ్ల లోపల వారి జీవిత వివరములు, [విద్యాభ్యాసము, ఉద్యోగములు వగైరా], (7) శ్రీ చేబ్రోలు సూరన్న (విశాఖ జిల్లా)గారి జీవిత సంగ్రహం, ఛాయా పటము, (8) శ్రీ కలవగుంట వెంకట రంగాచార్యులు జీవిత సంగ్రహం, ఛాయా చిత్రము (వ. గో. జిల్లా.)

పట్టణాలలో ఉద్యోగినుల పాట్లు

మన దేశంలో వివాహితలైన స్త్రీలు ఉద్యోగం చేయాలంటే ఎంతో కష్టం, అందుకు తగిన అవకాశాలు కూడా చాలా తక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా మనదేశ ఆహార వ్యవహార విషయాలు కూడా అందుకు ప్రతిబంధకాలనవచ్చు గృహసంబంధమైన బాధ్యతలు పూర్తిగా స్త్రీయే వహిస్తుంది. మన దేశంలో అట్టి స్త్రీలు ఉద్యోగాలు చేయాలంటే ఆమె పైనున్న గృహబాధ్యతను కొంతవరకు తగ్గించితేకాని ఉద్యోగానికి సమయం చిక్కడు కాలం, పరిస్థితులు మారాయి కనుక, ముఖ్యంగా మన ఆర్థిక వ్యవస్థ దృష్ట్యా స్త్రీ కూడా తప్పని సరిగా ఉద్యోగం చేస్తేనే కాని సంసారం గడవని పరిస్థితి లేర్పడినాయి అయితే అందుకు తగిన అవకాశాలను ఎవరికి వారు కొంతవరకు ముఖ్యంగా ప్రభుత్వమూ కల్పించవలసి యుంది.

ముఖ్యంగా పట్టణాలలో ఉద్యోగాలంటే ప్రయాణానికి చేసినంత సన్నాహమూ చేయవలసినదే ఆ ఆఫీసుల దగ్గరగా ఇళ్ళు దొరికిన వారికి అది ఒక వరమే అనుకోవాలి, పట్టణానికి ఒక మూల ఆఫీసయితే రెండవ మూల ఇల్లు దొరుకుతుంది భార్యా భర్తల ఆఫీసులు వేరయితే చెరొక మూలకూ పోవలసి యుంటుంది. బస్సు మొదలయిన రాళ్లీలు అధిక మవుతాయి. సరి కదా, పైముకు చేరుకోవడం కూడా కష్టమే, ఉద్యోగం చేసే గృహిణులకు ఇది చాలా పెద్దసమస్య కనీసం ఆఫీసు పైముకి ఒక గంట ముందు బయలుదేరితేనే కాని మారవలసిన బస్సులన్నీ మారి ఆఫీసు పైముకి చేరలేదు. ఉదాహరణకు-ఆఫీసు10 గంటలకైతే ఏతొమ్మిదింపావుకో ఇంటి దగ్గర బయలుదేరవలసి వస్తుంది అంటే ఇంట్లో పన్నులన్నీ తొమ్మిది గంటలకే ముగించుకొని పిల్లల్ని స్కూళ్ళకు పంపెక్కడికోపంపి, భర్తను ఆఫీసుకి పంపి-ఆమె కూడా తయారవ్వాలన్నమాట. అందుకుమొత్తం ఆమె బద్దుపెట్టే పైము మూడు గంటలకంటే ఎక్కువుండదు, రాత్రి ప్రొద్దుపోయేవరకు అలసటచెంది ఉదయం అరుగు టకన్నా ముందుగా మేల్కొనటం కష్టం కనుక 3 గంటలకాలంలో – పిల్లల్ని తదివించడం, స్నానాదికాలు, బట్టలు,భోజనాలు మధ్యలోకొన వలసినవ్యవహారాలుచూసుకోడంఅతిధిమర్యాదలనీ (అవసరమై నపుడు అస్సీ) అయిపోవాలన్నమాట. వీటి వల్ల ఏ కొంచెం ఆలస్యం అయినా ఆఫీసులో పై అధికారితో చివాట్లు తప్పవు.

యింటిపనులు

ఇహ సాయంకాలం ఆఫీసు పైము అయిపోయిన తరువాత ఆదరిపోపాటే (పిల్లలూ – భర్త) ఆమెకూడా అలసి వస్తుంది. అలసిపోయి ఉన్నా, ఆలస్యంగా వచ్చినా ఎదురుచూసే పిల్లల్ని ఆలక్ష్యం చేయలేదు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలి. ఇతర దేశాల్లో అయితే ఆహార వస్తువుల కోసం ఎక్కువ శ్రమపడకుండా, అన్ని సదార్థాలూ తయారు చేసినవి దొరుకుతాయి కాని మన దేశంలో వద్దనులకు ఇవినపికిరావు. ఏపూట కాపూట తయారుచేసుకోవలసింది కనుకఅందు కవసరమైన సదార్థాలను సమకూర్చడంలో కుటుంబ సభ్యులందరూ సహకరించవలసిందే. పూర్వం పురుషుడు ధనార్జన వదురుగానూ, స్త్రీ గృహనిర్వహణలోనూ బాధ్యతలను నిర్వర్తించే వారు. నేటి మన పరిస్థితులవల్ల ధనార్జనలో స్త్రీ పురుషులకి తోడ్పడేవారు, గృహనిర్వహణలో, పురుషుడు స్త్రీకి తోడ్పడటంలో తప్పేముంది?

పురుషులు ఇంటి పనిలో పాలుపంచుకోవడానికి హేళనచేసే స్వభావం మన సమాజంలో ఇకపోలేదు. నేనసేదేమిటంటే పరిస్థితులతోపాటు మనం. మన సంప్రదాయం కూడా మారాలి సంఘానికి కనుకూలంగా మనం నడవాలి, మనకూ మన సంప్రదాయాలకి వీలుగా మన పద్ధతులను మార్చుకోవాలి. అదే సాంఘిక శాస్త్ర న్యాయంకూడాను పురుషులు ఇల్లు పనులు చేస్తేతప్పు, ఇల్లు పద్ధతులు పెడితప్పు అనివచ్చే వారనుకున్నా, లేక ఒకరినింకొకరనుకున్నా అదీతప్పే అవుతుంది. ఆ దృక్పథం మనలో నుండిపోవాలి. అప్పుడే ఒకరికొకరు సాయపడగల్గుతారు అంతేకాని అన్నిబాధ్యతలూస్త్రీలే నిర్వహించాలి అంటే చాల కష్టం ఆమె మోయలేని బరువును ఆమెపై మోపరాదు.

కల్గించ వలసిన సౌకర్యాలు

ప్రస్తుతం ఉద్యోగాలుచేసే స్త్రీసౌకర్యార్థం కిండర్ గార్టెన్ స్కూళ్ళు వర్సరీడాలు వగైరా ఏర్పాట్లు చేసినట్లే. కుటుంబంలో కలసియుండ వీలులేని ఉద్యోగినులకు కూడా హాస్టలు వసతులు విరివిగా కలుగచేయాలి.

భార్యాభర్తలు ఒకే ఆఫీసులో లేదా ఒకే ఊరిలో ఉద్యోగం చేసే అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

ప్రతి ఆఫీసుకి ప్రత్యేక బస్సు ఏర్పాట్లు ఉన్న యెడల వారికి కొంతకాలం కలసివస్తుంది బస్సు దొరుకుతుందా లేదా అనే బాధలేకుండా ఆఫీసు స్థానంలో తమ్మీలు పట్టకుండా ఆఫీసుకి చేరగలుగుతారు. వీలయినంత వరకు బస్సు రేట్లు తగ్గించడంవలన వారు ఉద్యోగంచేస్తున్న ఉద్దేశ్యానికి సహాయం జరుగుతుంది.

ఇహ ఇటలోని సభ్యులు – గృహకృత్యాలన్నీ స్త్రీయే నిర్వహించాలి అనే మూఢత్వాన్ని విడనాడి, పురుషుడు కూడా ఆమెకు సాయపడితే సంసారశకటం తేలిగా నడుస్తుంది. పిల్లల్ని గురించి శ్రద్ధ తీసికోవడానికి సమయం చిక్కుతుంది.

"ఆడవాళ్లేం పనిచేస్తారూ అనే దృష్టితో కొందరుఆఫీసర్లు స్త్రీలకి ఉద్యోగావకాశాలు లేకుండా చేస్తున్నారు ఆ దృష్టి వారిలో నశించాలి. ఆడవాళ్ళకు అన్ని అవకాశాలు ఉన్నాయి అనే ఈ భావం తోటి సోదర ఉద్యోగులు విరమించి, పరిస్థితులను దూర దృష్టితో గమనించాలి నేడు అన్ని రంగాలలోనూ స్త్రీలు పాటుపడగలరని నిరూపించుతూనే ఉన్నారు అది గమనించి వారి దురభిప్రాయాన్ని దూరం చేసుకొని, వారి శక్తి సామర్థ్యాలకు తగిన అవకాశమిచ్చి వారి ఆర్థిక పరిస్థితికి తోడ్పడు నిలాగా ఒకరికొకరు సహాయం చేసికొన్నప్పుడే అవుతుంది.

మనలో మనం

ప్రిక్రార్థిత ఆస్తిని తండ్రి- కుమారులు పం 'కోగా, తండ్రికి వచ్చిన వాటాలో ఆయన తదనంతరం కుమార్తెకుకూడ తొలిసారిగా 1956 హిందూ వారసత్వ చట్టంవల్ల హక్కు ఏర్పడింది. "ఈహక్కు ఆచరణలో ఏ రూపంలో, ఎంతవరకు అమలుజరుగుతూంది? ఇందువలన స్త్రీల జీవితంలో వచ్చిన మార్పులు ఏమిటి?" ఈ వారం ప్రారంభమైన ఈ చర్చలో రాష్ట్రంలోని వివిధప్రాంతాలలో ఈ సమస్య స్వరూపం ఏమిటో సోదరీమణులు తెలియజేయవలసిందనీ, చర్చలో పాల్గొనవలసిందనీ కోరుతున్నాం. ఆడ్వొకేట్లుగా ఉన్న సోదరీమణులు ఈ విషయంలో కొంత ప్రత్యేక పరిశీలన జరిపే అవకాశం ఉంది గనుక వారు కూడా చర్చలో పాల్గొనవలసిందిగా అభ్యర్థిస్తున్నాం. రచనలు శనివారంలోపుగా అందేటట్టు పంపించాలని మనవి.

మెదడుకుశత్రువులు,మిత్రులూ

ఇటీవల నేనొక వార్తాపత్రిక సంపాదకీయకార్యాలయానికి వెళ్ళటం తటస్థించింది. ఆ సంపాదకవర్గ కార్యాలయపు గదిలో సమావేశమైన అతిదులు, ఆతిధేయులూ అంతా పొగత్రాగుతున్నారు.

నాకు బాగా పరిచయమైన ఒకర్ని "మీ రెందుకు పొగత్రాగుతున్నారు?" అని అడిగాను, అక్కడొక గోడమీదవున్న "పొగత్రాగరాదు" అన్న పలకాన్ని చూపిస్తూ, ఆయన తరుముకోకుండా "హూడండి, ఈ సిగరెట్టు త్రాగకపోతే తలకాయ పనిచెయ్యదు. వేగంగా, చురుగా చెయ్యవలసిన పనికూడా మాది" అని సమాధాన మిచ్చాడు.

పొగాకు, పని త్వరగా చెయ్యటానికి కావలసిన ఉత్సాహాన్నీ, శక్తినీ యిస్తుందా? స్వజనాత్మక సామర్థ్యాన్ని అది పెంపొందిస్తుందా? ఈ అంశంపైన జరిగిన పరిశీలనబట్టి మెదడులోని జీవకణాలు, పొగత్రాగినప్పుడు నికొటైన్‌తో నిండిపోతాయని తేలింది. ఆ నికొటైన్‌వల్ల అవి ప్రకోపించి కొంత చురుకుగా పనిచేస్తాయి. ఆ జీవ కణాలలో నికొటైన్ పదార్థం లేకుండా పోయినప్పుడు పొగత్రాగే వ్యక్తికి నిరుత్సాహం కలుగుతుంది. ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది. అప్పుడు మళ్ళీపొగత్రాగటం జరుగుతుంది. మరికొంతసేపు ఉత్సాహంతో పని చేస్తాడు. ఇట్లా సిగరెట్లను ఒకదాని తరువాత ఒకటిగా త్రాగుతూనే ఉంటాడు.

ఆ ఉత్సాహం ఎటువంటిది? ప్రసిద్ధ రచయిత లియోటాల్‌స్టాయ్ ఈ అంశం పైన ఒక చిన్న పుస్తకం వ్రాశారు ప్రజలు మత్తు పదార్థాలకు ఎందుకు అలవాటు పడుతున్నారు? అని ఆయన ఆ పుస్తకానికి పేరు పెట్టారు.

"నీవు పొగ త్రాగుతుంటావు, నీలోని విమర్శకుడు, లేక నీవు చేసే పని ఎట్లా ఉన్నదని ప్రశ్నించే వ్యక్తిత్వం ఆ మత్తుతో ప్రశ్నించదని పరిస్థితి ఏర్పడుతుంది. నీకి ఇంక నీఅర్థం ఉండదు. అంత ముఖ్యంకాని స్వల్ప విషయాలే గొప్పవిగా కనిపిస్తుంటాయి. అస్పష్టంగా, గుప్తంగావున్న విషయాలు వెలుగుకు వస్తున్నట్టుగా తోస్తుంది. ఇంతకు ముందుపని విరుద్ధంగా తోచినవి, ఈ స్థితిలో బాగున్నట్టుగా ఉంటాయి రచయితకలం దించకుండా వ్రాసుకుంటూపోతాడు, రచన అడ్డులేకుండా సాగిపోతుంటుంది" అని ఆయన ఈ అనుభవాన్ని వివరీకరించి చెప్పాడు

పొగత్రాగే వ్యక్తి రక్తనాళాలు ఈవిధంగా వాటి స్థితి స్థాపక గుణాన్ని కోల్పోతున్నప్పుడు ఆ వ్యక్తి పొగత్రాగటంవల్ల సృజనాత్మకంగా పని చెయ్యగలుగుతున్నాడని చెప్పుకొని సంతోషించినందు వల్ల లాభం ఏమిటి? ఆ వ్యక్తి మెదడుకు ఆ రక్త నాళాలు తగినంత శక్తాన్ని చేకూర్చలేక పోతాయి. జీవకణాలు పుష్టిని కోల్పోతాయి. క్రమక్రమంగా ఆ వ్యక్తి తలనొప్పితో బాధపడవలసివస్తుంది పనిచేసే శక్తి సన్నగిల్లుతుంది. స్థాపక శక్తి దెబ్బతింటుంది.

సిగరెట్టు త్రాగినప్పుడు మెదడు రక్తనాళాలు ముడుచుకొని ఉంటాయి. సిగరెట్టు దమ్ము పూర్తి అయిన తరువాత కూడా 20, 30 నిముషాలపాటు అవి అట్లాగే ఉంటాయి ఎప్పుడూ తెంపన్నది లేకుండా సిగరెట్టను కాలుస్తుండే వ్యక్తి, మెదడు రక్తనాళాలకు విశ్రాంతినే ఇవ్వటం లేదన్నమాట ఆ వ్యక్తి మెదడు యొక్క రక్తనాళాలు ఎప్పుడూ కుదించుకొని ఉంటాయన్నమాట.

నిరంతరం సృజనాత్మక కృషిలో తీవ్రంగా నిమగ్నమైన రచయిత బెల్జాక్, అయన పెద్దపెద్ద పనకాలను వేసుకొని సమృద్ధంగా కృషి చేసినవారిలో ఒకడు. అయన కూడా మనస్సుకు ఉత్సాహాన్ని యిచ్చేదానికోసం గొప్ప అన్వేషణను జరిపారు. "పొగాకు దేహానికి హానికరమైనది. బుద్ధి దానివల్ల క్షీణిస్తుంది వ్యక్తులే కాదు, ఆ మత్తుకు జాతులకుజాతులే దెబ్బతింటునాయి కూడా" అని అయన పొగత్రాగటాన్ని తీవ్రంగా నిరసించాడు.

ఆ రచయితకు నచ్చింది కాఫీ.

మరి ఈ కాఫీ ఎటువంటిది?

కాఫీ గింజలలో నూటికి రెండు వంతులు కెఫైన్ అన్న పదార్థం ఉన్నది. నాడీ మండలాలనీకి, జ్ఞప్తిశక్తి ఉపరి భాగానికి ఉత్కర్షణ నిచ్చే గుణం దీనికి ఉన్నది, రక్త ప్రసరణను త్వరపను ఇది అధికం చేస్తుంది.

నాడీ మండలం సరిగా పనిచేయకున్నప్పుడు, రక్త ప్రసరణ సరిగా లేనప్పుడు, రక్త నాళాలు ఉబ్బులవల్ల దెబ్బతిన్నప్పుడు కాఫీ త్రాగమని వైద్యులు సూచిస్తుంటారు. తేయాకులోని థీయిన్ అన్న పదార్థంకూడా, కాఫీలోని కెఫైన్ వంటిదే. ఆ రెండూ ఒకే విధమైన ప్రేరణను యిస్తాయి.

ఈ కెఫైన్‌ను ఎక్కువ మోతాదులో సేవించినట్లయితే అది మనస్సును, మెదడును పూర్తిగా కుమ్మించ జేస్తుంది. కాఫీని కాఫీ, టీని కాఫీ ఎక్కువగా త్రాగకూడదు అని మనస్సును ఉల్లాసపరచటానికి బదులు బలహీనపరుస్తాయి.

మామూలుగా వీటిని ఏ పరిమాణంలో తీసుకొనటం మంచిది? ఒక టీ స్పూన్ కాఫీ పొడిని, మరిగే ఒక కప్పు నీటిలో వేస్తే అందులో 2 గ్రాముల కెఫైన్ ఏర్పడుతుంది రోజుకు యిట్లా మూడు కప్పుల కాఫీని త్రాగవచ్చు. కాఫీ కొంతమంది ఇంకా ఎక్కువ పొడి వేసుకొని, ఎక్కువ దట్టమైన కాఫీని వలు మార్లు త్రాగుతుంటారు. టీ విషయమూ అంతే కొంతమంది పాలుకూడా వేసుకోకుండా టీ త్రాగుతుంటారు. గోధుమ వన్నెలో వుండే మామూలు తేయాకులో, 2 గ్రాములకు మించి థీయిన్ పదార్థం ఉండదు.

కాఫీగాని, టీగాని ఎక్కువగా, స్ట్రాంగ్‌గా వదే వదే త్రాగుతూ ఉన్నట్లయితే, ఊపిరితిత్తులు వేగంగా పనిచెయ్యటం జరుగుతుంది రక్తప్రసరణ ఎక్కువవుతుంది. ప్రేవులలో రసవంటి పదార్థం ఎక్కువగా చేరుకుంటుంది. మెదడుకు కూడా ప్రకోపన తీవ్రంగా కలుగుతుంటుంది. వృద్ధాప్యంలోను, ఆ రైతొ ప్లైరాసిస్ జబ్బు ఉన్నప్పుడు, రక్తపుపోటువున్నప్పుడూ కెఫైన్ ఒంటికి ఎంత మాత్ర మూ మంచిది కాదు

మెదడును ఉత్సాహపరిచే వీటన్నింటిలోకి చెడ్డది త్రాగుడు పానీయాలలో,బీరు, సారాయి వీటన్నింటిలో ఆల్కహాల్ అన్న పదార్థం ఉంటుంది, ఒక గ్లాసు బీరులోని ఆల్కహాల్ చాలు, వ్యక్తి మెదడు పనిచెయ్యకుండా మొద్దుబారేటట్టుచేస్తుంది, జ్ఞానశక్తికి యిది చాలా హానికరమైనది. త్రాగుడుకు అలవాటుపడిన వారు మనస్సును ఒక దానిమీద కేంద్రీకరించలేరు.

పొగత్రాగేవారు, త్రాగుడుకు అలవాటుపడ్డ వారు తరచు మహా రచయితలను, కళాకారులను, గాయకులను ఉదాహరణగా చెబుతూ ఉంటారు. వాళ్లు యావజ్జీవితం పొగత్రాగినప్పటికీ, పానీయాలను సేవించినప్పటికీ ఉత్కృష్ట రచనలను చెయ్యలేదా అని ప్రశ్నిస్తుంటారు. ఈ విధమైన ప్రశ్నలకు లియో టాల్‌స్టాయ్ యిట్లా సమాధాన మిచ్చాడు.

"అత్యధికంగా మహత్తర శక్తిసంపన్నులైన వారు పొగత్రాగరు, త్రాగడు మొదలైన దురలవాట్లకు లోనైనప్పటికీ ఉత్కృష్ట రచనలను చెయ్యగలిగారు. ఆ దౌర్బల్య ప్రభావం వారిమీద అంతగా పడకుండినట్లయితే యింకా వారు శక్తివంతంగా పనిచెయ్యగలిగేవారు. వారిస్థాయి మరింత ఉన్నతోన్

పంచాయతీ అధ్యక్షునికి జరిమానా విధింపు

చల్లపల్లి, అక్టోబరు 18

దివిసీమలోని పెనకలపూరు పంచాయతీ మాజీ ప్రసిడెంటు శ్రీ వేమూరి వెంకటేశ్వర్లుగారు క్రొత్తగా ఎన్నికయిన ప్రసిడెంటుకు పంచాయతీ రికార్డు అప్పజెప్పనందులకు అవసరిగ్గ జ్యూడిషియల్ మెజిస్ట్రేటు పెట్టిందుకు 30 నుండి 20 లు జుల్మానా విధించినారు. జుల్మానా చెల్లించనిచో 2 వారములు సైదు శిక్ష విధిస్తూతీర్పు చెప్పినారు.

రేడియో

బుధవారం, అక్టోబరు 21
శక 1886 ★ ఆశ్వయుజ 29

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. వార్తలు విశేషాలు; 6-40 అం. వా: 6-45 హై. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 తరంగం; 7-30 దక్షిణ పాండురంగరాజు; 8-00 అం. వా: 8-15 హై. రిలే; 8-30 హై. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: 1-00 హై. రిలే; 1-30 గానము; 1-40 హిం. వా; 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 సరసవినోదిని; 7-45 హిందీ బాటిక; 8-00 హై. రిలే; 8-30 సిల్మ్ సంగీతం; 8-45 వాద్యబృందము; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఆంధ్ర మువ; 9-25 విరామసంగీతం; 9-30 ఫీ. రిలే; 9-45 లలితసంగీతం; 10-00 దక్షిణ పాండు రంగరాజు; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 సుదర్శనాష్టకం; 6-55 కామందకనీతి; 7-00 తె. వా: 7-15 నంకీర్తనం; 7-30 గానమురళి; 7-45 సితార్; 8-00 అం. వా: 8-15 ఆకాశవాణి గాయనీగాయక బృందం; 8-30 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాల (ఉర్దూ): 12-15 హై. ఫి. వలె; 12-30 ఫి. రిలే; 1-00 మహిళాసమాజం; 1-30 పద్య గోష్ఠి; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ఉన్నతశ్రేణులకు; 2-10 ఉ. వా: 2-20 మేహబూబ్ బర్కీకర్; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 హై. ఫి. వలె; 7-00 తె. వా: 7-15 హై ఫి. వలె; 7-30 చిత్రకదంబం; 8-00 ప్రమాణం (నాటిక) రచన: మిత్రు; 8-30 సితార్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ. వా; 9-30 ఫి. రిలే; 9-45 హిందీ బాటిక; 10-15 సితార్; 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.8 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6-30 హైస్కూలు వలె; 7-45 సమాప్తి.
49.02 మీ (6120 కిలోసై.)
8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.
42.02 మీ (7140 కిలోసై)
మధ్యాహ్నము: 11-45 టి. టి. ఎస్. వీరరాఘవాచారి; 12-30 హై. ఎ. వలె; 1-30 ఎస్. ఎ. వసంతకోకిల; 1-40 హై. ఎ. వలె; 2-01 వేణువు; 2-30 సమాప్తి.
సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-30 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ. వలె; 8-30 టి. టి. ఎస్. వీరరాఘవాచారి; 8-55 హై. ఎ. వలె; 9-15 చెన్నకేశవస్వామి వార్తలు; 9-30 హై. ఎ. వలె; 9-45 వయోలిన్; 10-30 హై. ఎ. వలె; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళగానం; 7-00 తె. వా: 7-15 వాద్యగోష్ఠి; 7-30 మ. ఎ. వలె; 8-00 అం. వా: 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 మ. ఎ. వలె; 1-00 కదంబ.: 1-30 అం. వా: 1-40 గీతమంజరి; 1-50 తె. వా: 2-00 మధురగీతం; 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళం); 2-40 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా: 6-05 మ. ఎ వలె; 6-20 వాతావరణ మాదన. స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ - తమిళం; 6-35 వీణ; 7-00 తె. వా; 7-15 చిత్రగానం; 7-30 సి. ఎస్. నరోత్తమి; 7-45 రంగస్థలము నాకు నేర్పింది: ఎ. నాగేశ్వరరావు ప్రసంగం; 8-00 తెలుగు నాటిక; 8-30 మ. ఎ. వలె; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 అంగ్లమువ; 9-30 ఫి. రిలే; 9-45 పాశ్చాత్యసంగీతం; 10-35 సమాప్తి - జన గణ మన.

ప్రభుత్వ రంగంలో అజంజాహి మిల్స్

వరంగల్ పట్టణ కమ్యూనిస్టు ఐదవ మహాసభ తీర్మానం

వరంగల్, అక్టోబరు 18

ఆజాంజాహి మిల్లు లో ప్రభుత్వానికున్న వాటాలను ప్రైవేటు యజమానులకు అమ్మజూపటాన్ని వ్యతిరేకిస్తూ దీనిలోని మిగతా ప్రైవేటు షేర్లనుకూడ ప్రభుత్వమే కొని పూర్తిగా దీనిని పబ్లిక్ రంగానికి వర్తించేట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వరంగల్ పట్టణ కమ్యూనిస్టు పార్టీ ఐదవ మహాసభ తీర్మానించింది.

శ్రీ ఎం. కృష్ణమూర్తిగారి అధ్యక్షతన వరంగల్ పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఐదవ మహాసభ ఈ నెల 12 వ తేదీన జరిగింది. జిల్లా సమితి కార్యదర్శి శ్రీ తీగల సత్యనారాయణరావు, శ్రీ గన్నెట గోపాలరెడ్డికి (జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు) సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ గోపాలరెడ్డిగారు జండాను ఎగుర వేశారు.

కామ్రేడ్స్ అజీజ్ఘోష్, బొగ్గియాటి, గోట్వాల్, శోరె, ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, జయసూర్య, దాలిగాల మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

శ్రీ సత్యనారాయణరావుగారు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోని సిద్ధాంత విభేదాలపై జాతీయ సమితి రిపోర్టు వివేచనను, భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమ ముసాయిదాలను వివరించారు. అవి ఆమోదించబడినవి.

తర్వాత పట్టణ కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి శ్రీ యస్. రాజనారాయణగారు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అదాయ వ్యయాలనుకూడ వివేచించారు. తర్వాతనంతరం సభవారు వీటిని ఏకగ్రీవంగా అంగీకరించారు.

జిల్లా మహాసభకు ఏడుగురు ప్రతినిధులను ఎన్నుకున్నారు.

పట్టణ కమిటీగా అయిదుగురిని మహాసభ ఎన్నుకున్నది. వారు శ్రీ యుతులు యస్. రాజనారాయణ, ఎం. కృష్ణమూర్తి, మాదారపు వీరయ్య, ఎం. లక్ష్మీపతి, రాజయ్య పట్టణ కమిటీ కార్యదర్శిగా శ్రీ రాజనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆజాంజాహి మిల్లులో మేనేజిమెంటు, యాక్సిడెంటు పరిహారముపై అదుమాలకు ఎక్కువ ఉన్నారని వారు పుమారు 75 మంది కార్మికులను పనినుండి తీసివేసినారని 4 మాసాల నుండి వారిని పనిమీద పెట్టుకోకుండా వున్న మేనేజిమెంటు వైఖరిని ఖండించుతూ యాక్సిడెంట్లను గురియైన కార్మికులను పనిమీద తీసుకోవాలని తీర్మానించారు.

ఆహార ధాన్యాల ధరలు దిన దినం చుక్కలంటు తున్నాయనీ అందుకని వ్యాపారులు, ధాన్యం దోపు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటానే కొంతవరకైన పరిష్కారము కాగలదనీ తీర్మానించారు.

"పీడీ నిర్బంధ కనీసవేతనాల చట్టంలో షెడ్యూల్ నిర్బంధగా ప్రకటించబడినా, ఇంతవరకు పీడీ కార్మికులకు కనీస వేతనాలను చట్టప్రకారంగా నిర్ణయించుటకు ప్రభుత్వం చొరవతీసుకోకుండా మౌనంవహించుటపట్ల ఈ మహాసభ తన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నది. ఇప్పటికైనా కార్మికశాఖ కనీస వేతనాల సంహిత్తిని తిరిగి నియమించాలి" అని తీర్మానించారు.

హుజూరాబాద్ తాలూకా కమ్యూనిస్టు మహాసభ

హుజూరాబాద్, అక్టోబరు 17

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా కమ్యూనిస్టుపార్టీ ద్వితీయ మహాసభ ఈనెల 4 వ తేదీన ముల్కనూరు గ్రామంలో జరిగింది. మహాసభకు జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఏ. హెచ్. వెంకటరామారావు, శ్రీ అనబోయిన మల్లయ్యగారు హాజరు అయినారు. మహాసభకు శ్రీ రాపెల్లి రాజేశ్వరగారు అధ్యక్షత వహించారు. ఇటీవల మరణించిన కామ్రేడ్సు శోరే, బొగ్గియాటి, బెంజమిన్ దేవిన్ మొదలగు పార్టీ నిర్మాతలైనవారికిని, భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ అజయకుమార్ ఘోష్, ప్రధానమంత్రి, శ్రీ నెహ్రూ, జయసూర్యగార్ల గౌరవార్థం రెండు నిమిషములపాటు మౌనము వహించారు.

జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపైన, పార్టీ ముసాయిదా కార్యక్రమంపైన శ్రీ సి. హెచ్. వెంకట రామారావుగారు వివేచన విస్తరించారు. చర్చల తరువాత తాలూకా సమితి కార్యదర్శి శ్రీ యం. లక్ష్మీ నారాయణగారు తాలూకా కార్యకలాప వివేచనను సమర్పించారు.

బ్యాంకులను జాతీయం చేయాలని, తిండి గింజల దోపు వ్యాపారమును జాతీయం చేయాలని, తెలంగాణా ప్రాంతంలో భూములు కొనుక్కున్న రైతులకు పట్టాలనిచ్చే గడువును ఒక సంవత్సరం వరకు పెంచాలని తీర్మానించారు.

13 మందితో నూతన కార్యవర్గమును, కార్యదర్శిగా శ్రీ యం. లక్ష్మీనారాయణగారిని, సహాయ కార్యదర్శిగా శ్రీ వి. రాజేశ్వరగారిని ఎన్నుకొన్నారు.

ఆ రాత్రి శ్రీ ఏ హెచ్. రాజమౌళిగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది. సభలో 17 వ సంవత్సర మై ఆ కాంగ్రెసు పరిపాలనలోని అవినీతి అక్రమ చట్టాలను బహిర్గతములు, కోటీశ్వరుల ప్రమోజనమను కొరకు ఏ విధంగా ప్రభుత్వం తోడ్పడినదో వివరించారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఈ వాస్తవమును గుర్తించి కాంగ్రెసు ప్రభుత్వమును గద్దెదించు వరకు తమ పోరాటాన్ని నిర్వహిస్తుండాలని జిల్లా, తాలూకా నాయకులు ప్రసంగించారు.

అనంతరం మల్లారం దళంవారిచే నుద్యోగ ప్రదర్శిత జరిగినది.

సత్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభకు పెదకూరపాడులో ఏర్పాట్లు

పెదకూరపాడు, అక్టోబరు 18

గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా పెదకూరపాడు గ్రామ కమ్యూనిస్టు శాఖ సమావేశం 13వ తేదీన శ్రీ పేకేటి సికిందర్‌గారి అధ్యక్షతన జరిగినది. శ్రీ దరిశి పానకాలరావు, శ్రీ అంబటి హనుమంతరావుగార్లు పాల్గొన్నారు. ఈ నెల 20 వ తేదీన యిక్కడ జరగనున్న తాలూకా కమ్యూనిస్టు మహాసభ ఏర్పాట్లు చూచుటకు కార్యకర్తలు తీసుకున్నారు.

12 వ తేదీన సత్తెనపల్లిలో జరిగిన సత్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యుల సమావేశంలో శ్రీయుతులు దరిశి పానకాలరావు (కన్వీనర్), గంజి మునలయ్య, అంబటి హనుమంతరావు, మందాల నరసింహారావు, కాసుల తిమ్మయ్య, రావూరి కృష్ణారావుగార్లతో తాలూకా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటయింది.

శ్రీ కరుటూరి సత్యనారాయణ గారికి, కమ్యూనిస్టుపార్టీకి సంబంధంలేదు

నర్సాపురం, అక్టోబరు 18

"పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంతాలూకా ఎ. వేమవరం గ్రామకమ్యూనిస్టు కమిటీ సభ్యుడు, బ్లాకు యువజన సంఘ కమిటీ సభ్యుడునైన శ్రీ కరుటూరి సత్యనారాయణకూ, కమ్యూనిస్టుపార్టీకి ఎట్టి సంబంధంలేదు. ఇరదు పోటీపార్టీలోచేరి పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. ఇతనికి పార్టీకి ఎట్టి సంబంధం లేదని ఆ దంపతు బ్లాకు కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ నెక్కంటి నరసింహారావుగారు తెలియజేస్తున్నారు.

తుమ్మపాల చక్కెర ఫ్యాక్టరీయజమానుల వింత వైఖరి

అనకాపల్లి, అక్టోబరు 18

విశాఖజిల్లా అనకాపల్లివద్ద తుమ్మపాల గ్రామంలో ఒక పంచదార ఫ్యాక్టరీ వుంటేది. పూర్వం ప్రైవేటు యజమానుల చేతుల్లో వుండిన దీనిని గత 5, 6 యేళ్ళనుండి ఆంధ్ర కాపరల్ అగ్రికల్చరల్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీవారు నిర్వహిస్తున్నారు. దీని యాజమాన్యంలో కీలకమయిన పాత్ర లోగడకృషికార్‌లోక్‌పార్టీ, ఇప్పటి స్వతంత్ర పార్టీకి చెందిన రాజ్యసభ మాజీ సభ్యుడు శ్రీ విల్లూరి వెంకటరమణగారిది.

ఈ సహకార సొసైటీకి వారు గౌరవ వేతనం పుచ్చుకొనే కార్యదర్శికూడా. పంచదార ఫ్యాక్టరీ యాజమాన్యం మారినప్పుడేదే కమ్యూనిస్టుల ప్రాబల్యంలో వున్న ఫ్యాక్టరీ కార్మికసంఘంలోని కార్మికులు అనేక మినహాయింపులకు పంపినిన దుస్థితి వుంది. సొసైటీలో సాధారణ పేదరుదులైన సామాన్య రైతుల ప్రయోజనాలకు కార్మిక ప్రయోజనాలు వ్యతిరేకమనే అపోహకలిగించి తంతు నడిపించారు. అక్రమాలకు, అనుయాయులకు ఆ స్థానంలో కొలువు లభించడం సంగతి సరేసరి!

ఈమధ్య ఆ ఫ్యాక్టరీలోని కార్మికులకు పంచిన నోటీసుల్లో, చుచ్చుకొన్ని యిలా వున్నాయి.

"నీకు పట్ల వూపిపోయాయి; నమలలేవు. తగినంత పుష్టికరంగాలేవు. వయసు తక్కువగావుంది, (50 ఏళ్ళ కార్మికుడికి) అని ఫ్యాక్టరీ డాక్టరు చెబుతున్నాడు గనుక పనిలోనుండివిన్ను యెందుకు తొలగించరాదో తెలుప వలసింది."

"నీవు తగినంత పుష్టిగాలేక నిస్తత్తువగా వున్నావు గనుక 3 నెలలో నీ పుష్టిని పెంచుకోకపోతేమాకొలువునుండి నీవుతీసివేయకో వలసి వుంటుంది!"

నమలడానికి, దంతపుష్టి కలిగివుండడానికి చెయికుగాని పత్తువ పెంచుకోడానికి బలవర్ధక పదార్థాలు, పానీయాలుగాని యీ యాజమాన్యం తన కార్మికులకు పుచితంగా యిచ్చేది యేమీలేదు. మరి అలాటప్పుడు యీ నోటీసులు యెందుకో! కార్మికుల్ని వేధించడానికాకపోతే!

నెల్లూరుజిల్లా గిద్దలూరు గ్రామ వ్యవసాయ కార్మిక సంఘానికి శ్రీ పి. వి. సుబ్బయ్యగారు అధ్యక్షులుగా కార్యవర్గం ఎన్నుకోబడింది.

ఇప్పుడైనా కావలికాల్వ నిర్మాణాన్ని ప్రారంభించాలి

ప్రభుత్వానికి కావలి తాలూకా లేవకమ్యూనిస్టు మహాసభ విజ్ఞప్తి

కావలి, అక్టోబరు 18

"కావలి కాల్వకింద కావలి తాలూకాలోని కావలి - బోగోలుప్రాంతాలు, ఇందుకే ఏర్పాటైన కొంతభాగము పారుదల అవుతుందని అంచనాలు వేశారు. ఈ కాల్వ నిర్మాణస్థాపన చేశారు. ఈ కాల్వ ప్రస్తావనలో యున్నది. తాలూకా రైతు కాటకాలకు గురియౌతున్నది. దాదాపు 40 సంవత్సరములనుండి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం యింతవరకు పూనుకోలేదు. సుమారు ఒకకోటి యాభై లక్షలతో పూర్తి అయ్యే ఈ కాల్వకు ప్రభుత్వంవారు వెంటనే పూనుకోవాలని కావలికాల్వ పని ప్రారంభించాలని నెల్లూరుజిల్లా కావలితాలూకా కమ్యూనిస్టుపార్టీ 5 వ మహాసభ తీర్మానించింది.

దగదర్తి - ముంగమూరు - మైనరు యిరిగేషను స్కీము ఎస్టిమేటు పూర్తిచేయించి ఆహార ఉత్పత్తి అవసరముగా పెరగవలసిన ఈ పరిస్థితులలో ప్రభుత్వం కాల్వ త్రవ్వింపటాన్ని అతి త్వరలో ప్రారంభించాలని కూడ ఈ మహాసభ తీర్మానించింది.

బోగోలు గ్రామములో ఈ మహాసభ అక్టోబరు 10, 11 తేదీలలో జరిగింది.

దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మోటుపోతుల శంకరయ్యగారు ఎర్రజెండాను ఎగురవేయడంతో మహాసభ కార్యక్రమము ప్రారంభమైంది. 12 గ్రామాల నుండి 64 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ మద్దినేని వెంకటయ్యయ్య శ్రీ వేమూరుగారు రామయ్యగార్లను అధ్యక్షవర్గంగా ఎన్నుకొన్నారు.

తదనంతరం, కామ్రేడ్స్ మారిస్ శోరే, బొగ్గియాటి, బెంజమిన్ దేవిడ్, ఓటో గోట్వాల్లు, ప్రధాని నెహ్రూ, డాక్టరు దాలిగ, డాక్టరు జయసూర్య, డాక్టరు రాజారావు, కావలి తాలూకా కమ్యూనిస్టు నాయకులు అల్లంపాటి రామచంద్రారెడ్డిగార్ల మరణమునకు సంతాపతీర్మానాన్ని ప్రవేశపెట్టేవారికి జోహార్లు అర్పిస్తూ ఒక నిమిషము లేచి నిలబడ్డారు.

శ్రీ శంకరయ్యగారు పార్టీ ముసాయిదా కార్యక్రమాన్ని గూర్చి వివరించారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ అర్గనైజింగు కమిటీ కన్వీనరు కావలి తాలూకా రాజకీయ నిర్మాణ కార్యకలాపాలపై వివేచిక వివరించారు.

తర్వాత 12 మందితో కావలి తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగా శ్రీ పేకు బానీనిని ఎన్నుకొన్నారు. నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభకు 26 మంది ప్రతినిధులు గాను, మరొక నలుగురు పర్యాయమై ప్రతినిధులుగాను ఎన్నుకొన్నారు.

ప్రతి 500 జనాభాలుగల ప్రతి పెంటలోను పాకడిపోలు స్థానాలుండాలనీ, ప్రజలు కోరినచోట నిర్ణయించిన ధరలకు ధాన్యం డిపోలు పెట్టాలనీ, పాకడిపోలున్న చోట్ల దానన్ని ధాన్యం సరఫరాలువ్యాపలనీ తీర్మానించారు.

ఇర్రిగేషన్లలో పేరుతో 419 జి వోను జారీ చేసి ప్రభుత్వం యిరవై రెట్లు పెన్నాల్టీలు విధించటాన్ని మహాసభ తీవ్రంగా ఖండించింది.

మహాసభలో ప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా తర్చలో పాల్గొన్నారు. మహాసభకు బోగోలులో 10, 11 తేదీలలో జరిగే దానికి ఉపాధ్యాయుల, ఉద్యోగుల కోర్కె న్యాయమైనదనీ; కాని యీ కోర్కె అసంపూర్తిగానే అంగీకరింపబడిందని తెలుపుచున్నది.

పైగా యీ 5, 6 రూపాయల పెంపుదలను కూడ గ్రామాధికారులు, విద్యుత్తు శాఖ మరియు రోడ్డు రవాణా కార్మికులకు యివ్వకపోవడం వల్ల ప్రభుత్వం ఉద్యోగుల మధ్య విచక్షణను చూపినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం సత్వం ప్రదాయం నెలకొల్పడం లేదనేందుకు యిది ఉదాహరణ. హైదరాబాదులోని ఉద్యోగులకు స్పెషల్ పే అలవెన్సును యివ్వకపోవడం ఆగ్రహంగాన్ని కలిగించింది.

ఎయిడెడ్, సెకండరీ, ఎలిమెంటరీ స్కూళ్ళలో పనిచేసే టీచర్లకు మరియూ నాన్ టీచర్లకు యీ పెంపుదల వర్తిస్తుందని స్పష్టపర్చబడలేదు. కాన వర్తించుందని స్పష్టీకరించారు. యు. జి. సి. స్కేళ్ళు పొందుతున్న కాలేజీ టీచర్లకుకూడా యీ పెంపుదలకు 1964 ఏప్రియల్ పెంపుదలను వర్తింపజేయాలి.

కనీసం 1961 నాటి రేట్లకు ధాన్యాన్ని, ఇతర జీవితావసర వస్తువులను సప్లయి చేసేందుకు ప్రభుత్వం ఆంగీకరించాలి. ఆయా సన్న సంప్రదింపులలో ప్రభుత్వం ఉద్యోగుల మధ్య అంగీకరించబడిన రేట్లను వీటిని సప్లయి చేసేస్కీము పూర్తిగా అమలులోకివచ్చే వరకూ 5, 6 రూపాయల పెంపుదల మంజూరు సాగుకూనే ఉంటాయి. 1964 ఏప్రిల్‌లో పెంచబడిన డి. ఏ. బాలదని మనం చేస్తున్న అంచనా వలితమే ప్రస్తుత పెంపుదల. మిగతా రాష్ట్రమని పేరుబడిన ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం కొరకు క్యూలో నిలబడటం, తుపాకి కాల్పులకు గురికావడం జరుగుచుండగా తమిళనాడు రాష్ట్రాలైన మద్రాసు, కేరళలో (మన యెగువతులవల్ల) ఇలాంటి దాడులు మనంతగా వారికి లేవు. గత అనుభవాసాలుగా వున్న అహారపరిస్థితి తీవ్రత-దీని వల్ల జరిగిన అదనపు వ్యయం దృష్ట్యా ఏప్రియల్ నెలనుండే యీ పెంపుదల అమలు జరపటం న్యాయం.

అంగీకరించిన రేట్లకు ఆహార ధాన్యం సప్లయిజరిగేవరకు....

ప్రస్తుతం స్వల్పంగా పెంచిన కరువుభత్యం కొనసాగాలని శ్రీ శ్రీరామమూర్తిగారి మనవి

విజయవాడ, అక్టోబరు 16

రాష్ట్ర మంత్రివర్గం ఈనెల 12 న సమావేశమై ఉపాధ్యాయుల, ఉద్యోగుల కోర్కెలపై చేసిన నిర్ణయాలను గూర్చి జరిపిన సమావేశంలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ ఏ. శ్రీరామమూర్తి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఉపాధ్యాయుల, ఉద్యోగుల న్యాయమైన కనీస కోర్కెలను ప్రభుత్వం పూర్తిగా అంగీకరించకపోవడం కోదనీయం. ప్రక్కనే ఉండుపేగాక ఒకప్పుడు జాగ్రత్తులుగా వున్న మద్రాసు రాష్ట్రంలో ఉపాధ్యాయులూ, ఉద్యోగులూ పొందుచున్న సౌకర్యాలన్నా మనం మన మంత్రివర్గం నుండి పొందలేక పోయామంటే తరల పెరుగుదల శీఘ్రతవల్ల నియమిత ఆదాయంగల మధ్యతరగతి ఉద్యోగ కుటుంబం బడ్జెటు ఆంధ్రలో ఎంత తల్లకిందులైందో మంత్రివర్గం పరిగణనన లోనికి తీసుకొన్నట్లుగా లేదు.

మద్రాసురాష్ట్రం

పే గ్రూపు	డి. పే.
1-59	రు. 20-50
60-149	రు. 25-50
150-209	రు. 42-00
210-278	రు. 50-00
300-315 డి.ఎ.తో, మొత్తం ఆదాయం	రు. 350-00
316-600 రు. 35 నుండి రు. 20 లకు తరుగు	

ఆంధ్రప్రదేశ్

పే గ్రూపు	12 వ తేదీ పెంపుదలతో డి.ఎ.
1-49	రు. 20.00
150-300	రు. 32-00
301-332 డి. ఎ. తో మొత్తం ఆదాయం	రు 332-00
333-500	రు. 5-00

పై అంశాలవల్ల తేలేది ఏమిటి: తక్షణమే రు. 10 లు డి. ఎ. మంజూరు చేయబడాలన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల కోర్కె న్యాయమైనదనీ కాని యీ కోర్కె అసంపూర్తిగానే అంగీకరింపబడిందని తెలుపుచున్నది.

పైగా యీ 5, 6 రూపాయల పెంపుదలను కూడ గ్రామాధికారులు, విద్యుత్తు శాఖ మరియు రోడ్డు రవాణా కార్మికులకు యివ్వకపోవడం వల్ల ప్రభుత్వం ఉద్యోగుల మధ్య విచక్షణను చూపినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం సత్వం ప్రదాయం నెలకొల్పడం లేదనేందుకు యిది ఉదాహరణ. హైదరాబాదులోని ఉద్యోగులకు స్పెషల్ పే అలవెన్సును యివ్వకపోవడం ఆగ్రహంగాన్ని కలిగించింది.

ఎయిడెడ్, సెకండరీ, ఎలిమెంటరీ స్కూళ్ళలో పనిచేసే టీచర్లకు మరియూ నాన్ టీచర్లకు యీ పెంపుదల వర్తిస్తుందని స్పష్టపర్చబడలేదు. కాన వర్తించుందని స్పష్టీకరించారు. యు. జి. సి. స్కేళ్ళు పొందుతున్న కాలేజీ టీచర్లకుకూడా యీ పెంపుదలకు 1964 ఏప్రియల్ పెంపుదలను వర్తింపజేయాలి.

కనీసం 1961 నాటి రేట్లకు ధాన్యాన్ని, ఇతర జీవితావసర వస్తువులను సప్లయి చేసేందుకు ప్రభుత్వం ఆంగీకరించాలి. ఆయా సన్న సంప్రదింపులలో ప్రభుత్వం ఉద్యోగుల మధ్య అంగీకరింపబడిన రేట్లను వీటిని సప్లయి చేసేస్కీము పూర్తిగా అమలులోకివచ్చే వరకూ 5, 6 రూపాయల పెంపుదల మంజూరు సాగుకూనే ఉంటాయి. 1964 ఏప్రిల్‌లో పెంచబడిన డి. ఏ. బాలదని మనం చేస్తున్న అంచనా వలితమే ప్రస్తుత పెంపుదల. మిగతా రాష్ట్రమని పేరుబడిన ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం కొరకు క్యూలో నిలబడటం, తుపాకి కాల్పులకు గురికావడం జరుగుచుండగా తమిళనాడు రాష్ట్రాలైన మద్రాసు, కేరళలో (మన యెగువతులవల్ల) ఇలాంటి దాడులు మనంతగా వారికి లేవు. గత అనుభవాసాలుగా వున్న అహారపరిస్థితి తీవ్రత-దీని వల్ల జరిగిన అదనపు వ్యయం దృష్ట్యా ఏప్రియల్ నెలనుండే యీ పెంపుదల అమలు జరపటం న్యాయం.

పే కమిషను నియామకం:- పే కమిషను నియామకాన్ని సూత్రప్రాయంగా అంగీకరించినందులకు సంతోషం. అయితే యీ కమిషను విధానము అనగా హైకోర్టు జడ్జి అధ్యక్షుడుగా వుండుట వగైరాలాటివి దానికి వివేచించదగే వివరాలైనే దీని సత్ప్రయోజనము ఆధారపడి వుంటుంది. అందువల్ల 1.11.61 నాటి డి. ఏ. తర్వాత జరిగిన డి.ఏ. పెంపుదల జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలతో దామాషాగా వున్నదా? లేదా, ఉద్యోగ స్థానముయొక్క బాధ్యతలూ - అస్థానము తీర్చేయగ ఉద్యోగి విద్యార్హతలూ వగైరా దృష్టిలో నుంచుకొని వేతనన్యాయాన నిర్ణయము, ఉద్యోగి భద్రత, పెంపు నిబంధనలు వగైరా...విషయాలు యీ కమిషనుకు నివేదింపబడాలి. అన్నదే పే కమిషను నియామకానికి ప్రాధాన్యత ఉన్నది. వీటిని తర్వాత శీఘ్రతామయిన వల్ల యీ కమిషను సాఫల్యతను చేరి మారా యాక్షన్ కొవ్వినట్లు సమాలోచన జరుపవలసున్నది.

అసంబద్ధాలు: 1951, 1961 సవరింపుల వల్ల వేతనాలలోని అసంబద్ధాలు తొలగలేదు. సీనియర్లకు లాభకరంగా కలుగలేదు. మెట్రిక్ అర్హతగల ఎల్. డి. సి. కి మెట్రిక్ తర్వాత రెండేండ్లు శిక్షణ పొందిన సెకండరీ గ్రేడు టీచరుకు ఒకవేతనము రు. 80-160 నిర్ణయింపబడింది. దీన్ని అసంబద్ధంగా అంగీకరించాలని సంప్రదింపుల సమయము (సెప్టెంబరులో) ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి దాన్ని తొలగించాలని కోరినాము. ఇందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు కూడా. పే కమిషను నిర్ణయాలు వచ్చేవరకూ ఆగక ఇలా ప్రత్యక్షంగా కనిపించే అసంబద్ధాలను వెంటనే తొలగించేందుకు ప్రభుత్వం పూనుకోవడం న్యాయమని కోరుచున్నాను."

హైదరాబాద్‌లోని ప్రకాష్‌నగర్, అక్టోబర్ 2 న "రాష్ట్రపతి వీధుల అప్పుసహకార సంఘం" స్థాపించబడింది.

సాలూరులో రవ్వ, పిండి దొరకనిస్థితి

సాలూరు, అక్టోబరు 14

శ్రీకాకుళంజిల్లా సాలూరు పట్టణంలో నెల రోజులనుండి గోధుమ, మైదా, రవ్వ, గోధుమ పిండి చిల్లర వర్తకులకు అమ్మటకుగాను దొరుకుటలేదు. అందువలన రోజువారీవాడకం దాడులు చాలాయిబ్బందికి లోనగుచున్నాయి. హోటల్స్‌దార్లకు గోధుమనూక గోధుమ దొరకని కారణంగా పూరీ, దపాతీ, ఉప్మా మొదలగునవి చేయటంలేదు. ఇలా ఇంకొద్ది రోజులు సాగినయెడల హోటల్స్ మూతవేయవలసి యుంటుందని భయపడుతూ యున్నారు. చిల్లరవర్తకులకుఆహారధాన్యాలను అమ్మటకు యిచ్చిన లైసెన్సు పొందనిరీ యివ్వమని అధికారులు సలహాలు యిస్తూ యున్నారు. పదిహస్తాలపైగా విల్లరేసి అమ్మేవారికే లైసెన్సు యిచ్చుట కలదు. కాబట్టి చిల్లరగా ఒక్కొక్క బస్తాదొన్నన అమ్మకునేవారికి పర్మిట్ల మూలముగా అమ్మకానుటకు అర్హత్తు యిచ్చుటకు చాలా అవకాశములు గలవుగానీ అధికార్ల అశ్రద్ధకారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

ఇక విద్యుత్సంగతి పరేషరి. నెలదినాల కిందట కె. జి. 65-70 పైసలకు అమ్ముతూ

తిరువనంతపురంలో 32 దుక్కుల భారీవర్షం

6 గురి మృతి; 5 వేల యిండ్లు ధ్వంసం: నగరంలో 5 అడుగుల లోతు నీరు

తిరువనంతపురం, అక్టోబరు 18

గత రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ఒక యిల్లుకూలి తిరువనంతపురంలో ఇద్దరు మహిళలు మృతి చెందారు. రాత్రి 10.30 నుండి నేటి ఉదయం వరకూ సుమారు 32 దుక్కుల వర్షంపడి నగరంలోని పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. 3 అడుగుల మొదలు 5 అడుగుల లోతున వర్షపునీరు వీధుల వెంట ప్రవహిస్తోంది. సుమారు 5 వేల యిండ్లు కూలిపోయాయి. వరదలో కొట్టుకు పోతున్నవారిని రక్షించటంలో మరో 4 గురు కొట్టుకుపోయారు. మొత్తం ఇప్పటికి 6 గురి శవాలు దొరికాయి.

వరదకు గురయిన ప్రాంతాల నుండి ప్రజలను ఖాళీ చేయించి పోలీసులు సురక్షిత ప్రాంతాలకు చేర్చుతున్నారు.

ఒక ప్రాంతంలో ఇద్దరు యువకులు కొట్టుకుపోయారని తమకు రిపోర్టు అందినదని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసు లన్నారు.

ఇప్పటి కందిన ప్రాథమిక సమాచారాన్ని బట్టి 5 వేల పూరిండ్లు పూర్తిగానో, లేక పాక్షికంగానో దెబ్బతిన్నాయి. పూర్తిగా కట్టిన భవనాలుకూడా కూలిపోతున్నాయి.

వరద బాధితులలో 1500 మందికి తాత్కాలికంగా విద్యాలయాలు మొదలయినచోట్ల నివాసాలు ఏర్పాటు చేశారు.

కేరళ గవర్నర్ వి. వి. గిరి నేతృత్వంలో జిల్లాకలెక్టరుతో కలిసి వరద ప్రాంతాలను చూచారు.

ఇంత పెద్దవర్షం ఒక్క రోజున తిరువనంతపురంలో గత 50 సంవత్సరాలలో ఏనాడూ పడలేదు. 1908 అక్టోబరులో 16 దుక్కుల వర్షం ఒకరోజు కురిసింది.

వరద బాధితులకు ప్రభుత్వం చేయగల్గిన సహాయమల్లా చేస్తుందని శ్రీ గిరి అన్నారు.

మేల్వానా జంక్షన్‌వద్ద నేడుదయం నాలుగు శవాలను పోలీసులు కనుగొన్నారు. వరదలో కొట్టుకు వస్తున్న మరొకవిని పట్టుకొని వెంటనే హాస్పిటల్‌లో చేర్చారు.

విపరీతమయిన వరం కారణంగా ఏర్పడిన తీవ్ర పరిస్థితులను గురించి చర్చించడానికి నేటి సాయంత్రం శ్రీ గిరి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతోద్యోగుల సమావేశాన్ని జరిపారు.

వరదకు గురయిన కుటుంబా లన్నింటికీ ఉచితంగా రేషన్ ఇమ్మని జిల్లా కలెక్టరుకు ఆదేశాలు లిచ్చినట్లు సమావేశా నంతరం పత్రికా ప్రకటన వెలువడింది. ఎర్నాకులంలో 15 కేంద్రాలు నెలకొల్పి సహాయ కార్యక్రమాన్ని సాగిస్తున్నారు.

కూలిపోయినఇండ్ల పునర్నిర్మాణానికి సహాయం ఇమ్మని ప్రభుత్వం ఉద్యోగులకు జారీచేసింది. వరదకు గురయిన ప్రతి కుటుంబానికి 50 రూపాయలు నగదు ముందు ఇమ్మని ప్రభుత్వం కోరింది.

చాలా ప్రాంతాలలో కొబ్బరి, అరటిచెట్లు పడిపోయాయి. కన్నన్ మేలా దగ్గర వాల్లోర్ వద్దకు కూలిపోయింది. ఒక బోటు స్కూలు భవనం కూలి, దానితోపాటు ప్రక్కనున్న పెట్రోల్ పంపు, పెట్రోల్ స్తంభాలనుకూడా వరద గొట్టింది.

ఆస్తినష్టం 5 లక్షలు ఉంటుందని అంచనా

తిరువనంతపురం, అక్టోబర్ 18

తిరువనంతపురంలో భారీ వర్షాల వలితంగా జరిగిన ఆస్తినష్టం అయిదులక్షల మేరకు ఉంటుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అంచనా వేశారు.

నందిగామలో జూదం వ్యభిచార గృహాలపై దాడి

నందిగామ, అక్టోబరు 18

18 వ తేదీ రాత్రి సుమారు 11 గంటలకు విజయవాడ డి. వై. ఎస్. పి నందిగామ ఎస్. ఐ. గార్ల ఆధ్వర్యాన నందిగామలోని కొన్ని జూదా, వ్యభిచార గృహాలపై దాడి జరిగింది.

పేక ఆటవద్దనున్న 14 మందిని అరెస్టు చేశారు. రు. 706-50 నైనలు, వత్తులుకున్నారు.

వ్యభిచార గృహాలపై దాడిచేసి 10 మంది స్త్రీలను అరెస్టు చేయటం జరిగింది. తదుపరి వారిని జామీనుపై అందరిని విడుదల చేశారు. (వి. వి.)

షోంబేను చంపటానికి కుట్ర పన్నారట!

ఈజిప్టు, అల్జీరియా, మాలి అధ్యక్షులపై ఆరోపణ

లియోపాల్డ్‌విల్లే, అక్టోబరు 17

ఈజిప్టు, అల్జీరియా, మాలిదేశాల అధ్యక్షులు ముగ్గురు కలిసి, తనను, కాంగో రాజకీయ నాయకులను చంపటానికి కుట్ర పన్నారని ఈ రోజున ఒక సభలో ప్రసంగిస్తూ కాంగో (లియోపాల్డ్ విల్లే) ప్రధాని షోంబే ఆరోపించారు.

ఈ సభలో యాభై అయిదు వేలమందికి పైగా ప్రజలు పాల్గొన్నారు.

ఈ ముగ్గురు రాజ్యాధినేతలు కైరోలో సమావేశమయి. (కాంగో-క్రిమిన్లీ, ద్వారా తనను, కాంగోలోని ఇతర రాజకీయ నాయకులను చంపించాలని ఒక ప్లాను తయారు చేశారని తనకు తెలిసినట్లు ఆ సభలో ఆరోపించారు.

వీరి జిత్రను నివారం చేయటానికి, తన ప్రభుత్వం కొన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పుకున్నారు.

ఈజిప్టు పాచులను, అల్జీరియా పౌరులను పొద్దుమైనంత తొందర్లో కాంగోనుండి బయటకు వెళ్ళగొట్టటం జరుగుతుందని షోంబే ప్రకటించారు.

వీరిని దేశం నుండి వెళ్ళగొట్టేందుకు కాంగో ప్రభుత్వం ఏదైనా ఒక దట్టాన్ని చేస్తుందో లేక చేసిందో ఇంతవరకు తెలియదని, ఇక్కడి పరిశీలకులు చెపుతున్నారు.

కాంగోలో నివసిం చే ఈ రెండు దేశాల పౌరుల సంఖ్య ఎంతో కూడా యీ రోజుగా తెలియదు.

కాని కొందరు ఈక్విషియన్ ఉపాధ్యాయులు సమితివారితో కలిసి కాంగోలో పని చేస్తున్నారు.

మలేషియాతో రహస్య చర్చలకు ఇండొనీషియా ప్రతిపాదన?

కౌలాలంపూర్, అక్టోబరు 1

మలేషియా - ఇండొనీషియాల మధ్య రహస్య సంధానాలు జరగాలని ఇండొనీషియా ప్రభుత్వం ఒక ప్రతిపాదన చేసినట్లు నమ్మకమైన వాత్య వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇలాంటి శాంతి ప్రస్తావనలు జకార్తా నుండి వస్తున్నాయని ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ ప్రకటించారు.

గత రెండు వారాలలో ఈ విషయమై సుకర్నో 6 సార్లు ప్రస్తావించారని ఆయన అన్నారు.

"ప్రస్తుత వివాదాన్ని పరిష్కరించుకొనేందుకు సుకర్నోను కలుసుకోవడానికి నేనెప్పుడూ సంసిద్ధమే. అయితే ఇండొనీషియా మా దేశాన్ని స్వాధీనపరిచికొన్నాని, పూర్తిగా గౌరవించాలి. మా దేశంనుంచి తమ సైన్యాలను ఉపసంహరించుకోవాలి. అని ఆయన అన్నారు.

హెరాల్డ్ విల్సన్‌కు శ్రీ శాస్త్రి అభినందన

న్యూఢిల్లీ, అక్టోబరు 18

బ్రిటన్ కొత్త ప్రధానిగా నియుక్తులైన హెరాల్డ్ విల్సన్‌ను అభినందిస్తూ భారత ప్రధాని యీ రోజు ఒక సందేశం పంపారు.

పరస్పర పరిస్థితి ఏ నాడూ స్థిరంగా వుండదు. అదెప్పుడూ మారుతూ వుంటుంది. వర్తమాన పరిస్థితి మరింత గడ్డుగావుంది. ఇలాంటిస్థితిలో బ్రిటన్‌కు మీవంటి సమర్థులైన నాయకులు లభించడం చాలా అదృష్టం. అని ఆయన తన సందేశంలో చెప్పారు. భారత - బ్రిటన్ దేశాల సత్సంబంధాలను కూడా ఆ సందేశంలో ప్రస్తావించారాయన.

ఉభయ దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన సహకారం కొనసాగగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ భారత విదేశాంగ మంత్రి, స్వరణ్‌సింగ్ బ్రిటన్ కొత్త విదేశాంగ మంత్రి పాట్రిక్ గోర్డన్ వాకర్ పేర మరో సందేశం పంపారు.

ఉన్నితన్ కమిటీ సిఫార్సులకు ప్రభుత్వ నిరాకరణ

హైదరాబాద్, అక్టోబరు 17

గ్రామాల పునర్వ్యవస్థీకరణ, గ్రామోద్యోగుల రిటైర్మెంటుకు చెందిన ఉన్నితన్ కమిటీ సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది.

తాత్కాలిక సహాయం అందజేయాలనే సిఫారసును మాత్రం ప్రభుత్వం ఆమోదించిందని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ప్రస్తుతం వున్న గ్రామోద్యోగుల వ్యవస్థ యథాతథంగా కొనసాగగలదని అన్నారు.

నుస్సింగోట్టు తీర్చుదుష్ట్యా గ్రామోద్యోగుల వారసత్వ హక్కులను ప్రభుత్వం రద్దుచేసినప్పటికీ, భాధిత వచ్చినపుడు గ్రామోద్యోగుల పిల్లల దరఖాస్తులనుకూడా ఇతరుల దరఖాస్తులతోపాటు పరిశీలించబడతాయని అన్నారు.

ఆగ్రహావేశులైన ప్రజల చేతుల్లో మోటారుడ్రైవరు మృతి

పిల్లవాడిపై కారుపోనిచ్చిన దుర్ఘటనలో

బెంగుళూరు (మైసూర్), అక్టోబరు 18

జాతీయ రహదారిలో పిప్రాదాసన్ గ్రామం వద్ద ఒక బాలునిపై కారు లోలిన డ్రైవరును ప్రజలు ఆగ్రహావేశంతో రాళ్ళతో కొట్టి చంపారు. ఈ డ్రయివరు బరోనీ నూనె తుట్టి కర్మాగారంవద్ద కంట్రాక్టు పనులు చేయిస్తూ దినసరి కూలీల అనంతరం తిరిగి బరోనీకర్మాగారం వద్ద ఈ దుర్ఘటన జరిగింది. పిల్లవాడికి ప్రాణాపాయం లేదని తెలుస్తోంది. కాని మోటారు నడిపే డ్రైవరు మాత్రం మరణించాడు.

గవర్నర్ పదవికి విజయలక్ష్మి పండిట్ రాజీనామా

న్యూఢిల్లీ, అక్టోబరు 18

మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తన పదవికి రాజీనామా చేశారు.

రాష్ట్రపతి ఆమె రాజీనామాను ఆమోదించినట్లు రాజభవన్‌నుండి నేడొక ప్రకటన వెలువడింది.

హుబ్లూర్ పార్లమెంటరీ నియోజకవర్గానికి జరిగే ఉపఎన్నికలో, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమెను నియమించిన దృష్ట్యా ఈ రాజీనామా చేశారు. ఉపఎన్నిక నవంబరులో జరుగుతుంది.

నవంబరులో గోదావరి బ్యారేజీ మహాసభ

అమలాపురం, అక్టోబరు 18

కోనసీమ అభివృద్ధిలోభాగంగా నున్న ఇక్కడ నవ మహా వేళ మైన నవంబరు మొదటి వారంలో గోదావరి బ్యారేజీ మహాసభను జరపడానికి నిశ్చయించింది.

మహాసభ నిర్వహణార్థం శ్రీ కూచిమంచి వెంకటరత్నం అధ్యక్షులుగా, శ్రీ ఎన్. సత్యనారాయణమూర్తి ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్రకమూర్తిసంయుక్త కార్యదర్శిగాలోనీసీమ జానపదసత్యులు. సమితి అధ్యక్షులు తదితర ప్రధానమైన భూకామందులంతా సత్యులుగానూ ఈ సమావేశంలో ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నారు.

గోదావరి బ్యారేజీ మహాసభకు ప్రారంభోత్సవం చేయడానికి కేంద్ర ఉపమంత్రి శ్రీ వి. యస్. మూర్తి అంగీకరించారు.

రైలుక్రిందపడి తల్లీ, కుమారుల దుర్మృతి

తిరువనగిరి, అక్టోబరు 18

ఈనెల 15 వ తేదీ ఉదయం పూరీ - హైదరాబాద్ ప్యాసింజరు పెద్దపల్లి - అలేరు మధ్య నడుస్తున్నప్పుడు మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఒక శ్రీ ప్రమాదవశాత్తు పడిపోయింది. ఆమె దేహం ముక్కలు ముక్కలు అయింది. తల్లి పడగా చూసి 20 సంవత్సరములు కుమారుడు కిందికి దిగిపోగా అతడూ గాయపడినాడు. అతనిని తువనగిరి ఆస్పత్రిలో చేర్చిన మూడు గంటలకు మరణించారు. (వి. వి.)

బొమ్మిరిలో తాలూకా హరిజన సంఘానికి శ్రీ గొల్లపల్లి పాండయ్య అధ్యక్షులుగా ఎనమండుగురు సత్యులతో కమిటీని ఎన్నుకొన్నారు.

శస్త్రచికిత్స పరికరాల ఫ్యాక్టరీ తొలిదశ పూర్తి

హుమాయూన్ కబీర్‌చే ప్రారంభోత్సవం

మద్రాసు, అక్టోబర్ 18

సోవియట్ సాంకేతిక సహాయంతో మద్రాసు నగర సమీపంలోని సుంగంబాకం వద్ద నిర్మించిన శస్త్రచికిత్స పరికరాల ఫ్యాక్టరీ తొలి విభాగానికి కేంద్ర రసాయనిక, పెట్రోలియం శాఖల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ కర్మాగారం కేంద్రప్రభుత్వ ఆధీనంలో వుంటుంది. దానిని 5.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు.

ఈ కర్మాగారం నిర్మాణంలో యింకా అతి ప్రధానమైన తొలిమట్టం. ఇక్కడ మేలరకం శస్త్ర చికిత్స పరికరాలను తయారు చేస్తారు.

ఈ సందర్భంగా ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి పంపిన సందేశంలో సోవియట్ యూనియన్ యిందుకోసం చేసిన సహాయానికి తమ కృతజ్ఞత వెల్లడించారు.

ప్రొఫెసర్ కబీర్ కర్మాగార నిర్మాణానికి కృషిచేసిన పనివారినీ, యింజనీర్లనూ అభినందించారు.

సోవియట్ యూనియన్ సహకారంతో నిర్మించబడుతున్న యూనిటైటిక్. పింగెటిక్ ఔషధాల ఫ్యాక్టరీలు భారత ప్రజల ఆరోగ్య ప్రమాణాల్ని యింకాధికంగా పెంపొందించగలవనే ఆశాభావాన్ని మద్రాసులోని సోవియట్ కాన్సల్ జనరల్ బైకోవ్ వెల్లడించారు.

ఉత్సవానికి మద్రాసు ముఖ్య మంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత వహించారు.

ఈ విభాగంలో శస్త్రచికిత్స పరికరాల తయారీకి కావలసిన వస్తువులు ఉత్పత్తి అవుతాయి. ఈప్రాజెక్టుమొత్తంపూర్తియితే ఏటా యీ 2 కోట్ల విలువగల పరికరాలు ఉత్పత్తి అవుతాయి.

ప్రాజెక్టు అధికారి శ్రీ హెచ్. ఉ. వి. రెడ్డి మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీలో 166 రకాలవి 25 లక్షల పరికరాలు తయారవుతాయని చెప్పారు. 310 టన్నుల స్టెయిన్‌లెస్‌స్టీలు, 180 టన్నుల కార్బన్‌స్టీలు రష్యానుండి దిగుమతి చేసుకోవలసి వుంది.

అయినింకా యిలా చెప్పారు:

35 గురు భారతీయ సాంకేతిక నిపుణులకు రష్యాలో శిక్షణ ఇవ్వబడింది. వారిక్కడికి తిరిగి వచ్చారు. ఈప్రాజెక్టు నిర్మాణం, తదితర పనులలో పాల్గొనే 31 మంది రష్యా నిపుణులలో 9 మంది ఇప్పటికి వచ్చారు.

ఫ్యాక్టరీలో పనిచేసే వారికోసం 180 ఎకరాలలో నివాస గృహాలు నిర్మించబడతాయని అన్నారు.

భారత నౌకాధిపతిచే సోవియట్ సమిష్టివ్యవసాయక్షేత్రం సందర్శన

మాస్కో, అక్టోబరు 17

భారత యుద్ధనౌక "మైసూరు" పౌరాణిక పర్యటనకై ఒడెస్సా రేవుకు వచ్చిన వందరంలో నావికాసేనాని రియర్ అడ్మిరల్ కాప్టన్ రేవుకు 25 మైళ్ళ దూరంలో ఉన్న ఒక సమిష్టి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలోని రైతులు భారతీయ అతిథులకు విందుచేశారు.

కూడేరు సమితిలో కలరా: 11 మంది మృతి

అనంతపురం, అక్టోబరు 18

అనంతపురంజిల్లా కూడేరు పంచాయతీ సమితిలోని 11 గ్రామాలలో కలరా వ్యాపించింది. ఇనకచెర్లలో 40 మందికి సోకి 8 గురు చనిపోయారు. జల్లిపల్లిలో 5 గురికి తగిలి ఇద్దరు చనిపోయారు. కొప్పలకొండ, గందిరెడ్డి పల్లి, సోములదొడ్డి గ్రామాల్లో ఒక్కొక్కరూ చనిపోయారు. మోర్తాడు బూదేరు, కదిమి, కుచగుంటు, కక్కులపల్లి, పోతురాయి గ్రామాలలో కలరా వ్యాపించినట్లు అధికార్లకు నివేదిక లందాయి.

రోజురోజుకు ఈసమితి పరిధిలో కలరా క్రొత్తగ్రామాలకు వ్యాపిస్తూ వుందట. కాని దీనిని నిరోధించుటకు ఒక దార్లేదు. ఒక హెచ్చరిక అనిపించుట, ఒక యాత్రం పర్యటన మాత్రమున్నాయి. నీళ్ళంది చాలదని, అదనపు నీళ్ళంది ని చేయాలని జిల్లా హెల్త్ ఆఫీసరుకు వ్రాసుకొన్నారట.

ఒక గ్రామంలో కలరా వున్నపుడు చుట్టుపట్ల గ్రామాలలో కలరా సూచనలు నేమి నిరోధించడం అవసరమని ప్రజలు మొరపెట్టుకున్నా అదనపు నీళ్ళంది రాలేదు. ఉన్నఒక్కదార్లేదు. పై అధికారుల ఉద్యోగులురాత్రింబవళ్ళు శ్రమపడుచున్నారు. (వి. వి.)

కోయంబత్తూరువద్ద కాందిశీకులు

కోయంబత్తూరు, అక్టోబరు 18

కోయంబత్తూరు శివార్లలో కౌడన్ పాలయమ్‌వద్దనున్న తూర్పు పాకిస్తాన్ కాందిశీకుల శిబిరంలో, 200 కుటుంబాలలో 125 కుటుంబాలు పెద్దేదేవ వద్దకుని అక్కడ నుండి వెళ్ళిపోయాయి. వారు కలకత్తా వెళ్ళిపోవాలనుకొంటున్నారు. భూమి ఇస్తామని వాగ్దానంచేసి తమను పంపారనీ, కాని భూమి ఇవ్వలేదనీ, అందువల్ల వెళ్ళిపోతున్నామని వారన్నారు. అధికారులు ఎంత బ్రతిమాలినా వెనక్కు రామంటున్నారు.

పార్టీ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్న పోటీపార్టీ చర్యలు

కొత్తపేట తాలూకా కమ్యూనిస్టు సభలో శ్రీ ప్రభాకర చౌదరి ఖండన

కొత్తపేట, అక్టోబరు 15

"అనేక కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొంటూ ఎన్నో త్యాగాల పరిణామగా నిర్మించుకొంటూవచ్చిన కమ్యూనిస్టు ఉద్యమాన్ని కొందరు విచ్ఛిన్నం చేయబూనుకొన్నారు. ప్రజానుంహాలలో ఎక్కడి కక్కడ చీలికలు తెస్తూ తాము నీరుపోసిన మొక్కను తమ చేతుల్లోనే నరుకుదామనుకొన్నారు కనుకనే అని పోటీపార్టీ వారి పైబడిని తీవ్రంగా అందిస్తూ తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ విజ్జూరి ప్రభాకర చౌదరి కొత్తపేట సభలో ప్రసంగించారు.

కొత్తపేట తాలూకా కమ్యూనిస్టు పార్టీ 6 వ మహాసభ ఈ నెల 12, 13 తేదీలలో కొత్త పేటలో జరిగిన సందర్భంగా 13 వ తేదీ రాత్రి తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వీరమల్లు గంగాధరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ప్రారంభంలో పట్టణ పార్టీ నాయకుడు శ్రీ ఎద్దుశెట్టి సత్యనారాయణ మహాసభ జయప్రదం అగుటకు అన్ని విధాల సహకరించిన పెద్దలకు కృతజ్ఞత తెలిపి ఎల్లా నాయకులగు శ్రీయుతులు చౌదరి, ముళ్ళపూడి సూర్యనారాయణ తాలూకాకమిటి కార్యదర్శి శ్రీ గంగాధరరావుగార్లను వేదికపైకి ఆహ్వానించారు.

సదధ్యక్షుడు తమ ప్రసంగంలో ఇలా అన్నారు: మన దేశ సంపూర్ణ స్వాతంత్ర్యానికి 1929 లోనే కమ్యూనిస్టుపార్టీ తీర్మానించింది. తర్వాత మాత్రమే మమ్ము అనుకరించి కాంగ్రెస్ పార్టీవారు తీర్మానం చేశారు. మొదట్లో మమ్ము హేళన చేసిన కాంగ్రెస్ వారుసోషలిస్టునమూనా సమాజంకావాలనిఅనేది సభలో తీర్మానంచేయక తప్పలేదు. అలాగే సహకార వ్యవస్థంగూర్చిన తీర్మానంకూడా. 1939 ఎ. ఐ. సి. సి. సభ్యుడుగా అన్న శ్రీ దా. గేను కార్మిక ఉద్యమాలు నిర్మిస్తున్నందుకు శ్రీ వల్లభాయ్ పటేల్ అనాడు హేళన చేసినా కాంగ్రెస్ కూడా కార్మికోద్యమ ప్రాధాన్యత గుర్తించక తప్పలేదు. ఎన్నో త్యాగాల ఫలితంగా పార్టీని నిర్మించుకొంటూ వచ్చాము. ఆమెరికా రెండు వందల సంవత్సరాలలో నాధించిన అభివృద్ధిని సోవియట్ యూనియన్ 45 ఏళ్ళలోనే సాధించగలిగింది. సోషలిస్టు విధానాలే ఈ విజయానికి కారణం. అదే ధ్యేయంకోసం పనిచేసే అనేక మందిపై కాంగ్రెస్ తీవ్ర నిర్బంధ విధానాలను సరించి వేలాది నాయకులను తన పాదాక్రాంతం పెట్టుకొంది. మన తాలూకాలోకూడ మన ప్రియతమ నాయకులను దాను. అనంతంగారలను ప్రభుత్వం తన పాదాక్రాంతం పెట్టుకొంది. తన నాడు సోషలిస్టు శక్తులు అన్ని రంగాలలోనూ పైచేయిగా ఉన్నాయి. అంతరిక్షంలో ఒక రాకెట్టులో మనుషుల ప్రయాణంచేస్తున్నారన్న తాజా సమాచారమే ఇందుకు నిదర్శనం."

శ్రీ చౌదరి ప్రసంగం

తర్వాత ప్రసంగించిన శ్రీ ప్రభాకరచౌదరి కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతాలను, వాటిగమ్యాన్ని స్వతంత్రం వచ్చినది లగాయతు పార్టీ నుండి కొందరు విడిపోయే సర్వంతరూ భారత కమ్యూనిస్టుపార్టీలో తప్పుడు అవగాహనలు ఎలా ఉంటూ వచ్చాయో వివరించేస్తూ సుమారు 3 గంటలసేపు మాట్లాడారు.

అయన ఇలా అన్నారు:

"కమ్యూనిజం గూర్చి, కమ్యూనిస్టు సమాజ స్థాపన గూర్చి, వాటి అభ్యుదయం గూర్చి శేషం మీకోసము మాత్రమే కాక, విచ్ఛిన్నకారులై పోటీపార్టీని స్థాపించుకొన్న వారికోసం కూడా నేను వివరించవలసిన అవసరం వచ్చింది. వారు కమ్యూనిజం గురించి ఎడుగరేమో నన్న అభిప్రాయమే ఇందుకు కారణం.

మానవుని అవసరాల మేరకు శాస్త్ర అభివృద్ధికి సమృద్ధిగా అన్ని సమకూరినవనాడే అతనిలోగల స్వార్థం నశిస్తుంది. అదే కమ్యూనిజం ధ్యేయం. అట్టి కృషికై సోవియట్‌నున్నది కమ్యూనిజానికి పరివర్తన చెందుటకై సోవియట్ యూనియన్ 20 సంవత్సరాల ప్రణాళిక పేరుతో పురోగమిస్తూంది. ఇరవై యేళ్ళ అక్కరలేదు. పదేళ్ళు చాలుటా చైనావారు కమ్యూన్లని పెద్దగంతేసి పోరంగా పైపల్యం చెందారు. భావవిప్లవం సాధించనిదే కమ్యూన్లు తలపెట్టి విపరీత చెందారు. మరివ్వదేమో అట్టి విప్లవం కొన్ని వందల ఏళ్ళకైనా సాధ్యంకాదంటున్నారు. సుఖవమైన జీవితాన్ని పాగిస్తున్న సోవియట్ ప్రజలు వీరి దృష్టిలో బూర్జువాలు!

ఆనాడు పదిహేనేళ్ళ వయసుగలవారు తమ జీవితంలో కమ్యూనిస్టు సమాజపు అంచులు చూడగలరని సుమారు నలభై ఏళ్ళక్రితం లెనిన్ ప్రవచించాడు. సోవియట్ కార్యక్రమం లెనిన్ ప్రవచనాన్ని రుజువు చేస్తుండగా, చైనావారు అందుకు భిన్నంగా కొన్నివందల ఏళ్ళవరకు కమ్యూనిస్టు సమాజ స్థాపన జరుగదనే స్థాయికి దిగజారుతున్నారు.

మన పెద్దలు కలలుగన్న వ్యర్థాన్ని కమ్యూనిజం స్థాపిస్తూంది. ఈ స్వర్గం చూడడానికి మనిషి జీవనక్కరలేదు. అంతేకాదు వారు కలలుగన్న స్వర్గంలోనైనా ఏమైనాలోపాలుంటవచ్చునేమోగాని ఇందులో అవేమీ కానరావు. ఇప్పుడు అణ్యాయదాలు కూడా అంతయంతరమైనవనీ ఉన్నాయి."

సోవియట్ యూనియన్ సాధించిన విజయాలు, ఎట్టివరకులూ లేకుండా పరిశ్రమలకు, మున్నగునాటికి మనకు వారు చేస్తున్న సహాయము మొదలగునవి వివరించిన పిమ్మట ఇంకా ఇలా అన్నారు:

"భారత కమ్యూనిస్టుపార్టీలో మొదటినుండి

(1 వ పేజీ తరువాయి)

యీ ప్రపంచం మరింత భయంకరంగా పరిణమించింది: చైనా అణుబాంబు పరీక్ష ప్రపంచానికి పెద్ద ప్రమాద హెచ్చరిక అంటూ లండన్ నుండి వెలువడే 'సండే అబ్జర్వర్' నేడు రాసింది.

ప్రాక్పశ్చిమాల మధ్య శాంతియుత సహజీవన విధానానికి తన సర్వశక్తులను ధారపోసి అండుకు అంకితమైన వ్యక్తి క్రుశ్చేవ్ అంటూ ఆ పత్రిక రాసింది.

అయన అణు యుద్ధ ప్రమాదాన్ని వాదాగుర్తించడమే కాదు, ఆ ప్రాతిపదిక పై రాజకీయ విధానాల్ని రూపొందించారు. అతి స్వల్ప కాలంలోనే అయన అంతర్జాతీయ రంగంలో పెద్ద మార్పు తెచ్చారు, అయన లేకుంటే ఈ మార్పు రావడానికి చాలా సంవత్సరాలు పట్టి వుండేది. అని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

క్రుశ్చేవ్ సేవకు ప్రశంస

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ ప్రకటన

తూర్పు బెర్లిన్, అక్టోబరు 18

క్రుశ్చేవ్ పదవీ విరమణ జర్మన్ ప్రజల్లో తీవ్ర మనస్తాపం కల్గించిందంటూ తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరో యీ రోజు ఒక ప్రకటన విడుదల చేసింది.

"సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ రూపొందించిన మార్క్సిస్టు - లెనినిస్టు విధానాలను అనుసరించడంలో అయన గొప్ప మన్నన పొందాడు.

అయితే, అయన యిక ముందు తన దార్యతలను నిర్వహించగల స్థితిలో లేరని పార్టీ నిర్ణయించింది.

"లెనినిస్టు సాధారణ పంథాను కొనసాగించే దృష్టితో, పూర్తి దార్యతలోనే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ యీ ఏకగ్రీవ నిర్ణయానికి వచ్చి వుంటుందని దృఢంగా నమ్ముతున్నాం." అంటూ బ్యూరో విడుదలచేసిన ప్రకటనలో వుంది.

ఈ ప్రకటనను తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రచురించింది.

సమావేశం వాల్టర్ ఉల్‌బ్రిట్ అధ్యక్షతన జరిగినది.

రాయగిరి గ్రామంలో భార్యభర్తల ఆత్మహత్యలు

తువనగిరి, అక్టోబరు 18

తువనగిరి తాలూకాలోని రాయగిరి గ్రామంలో ఈ నెల 11 వ తేదీన సంగి బద్యయ్య అనే వ్యక్తి తనకూమిలోని చెట్టుకు ఉరిపోసుకొని మరణించారు. ఈ విషయం తెలిసిన కొద్ది గంటలలోనే అతని పెద్దభార్య లక్ష్మి బావిలోదూకి ఆత్మహత్య చేసికొనింది. పోలీసులు శవపరీక్షలు జరిపినారు. (వి. వి)

స్వాతంత్ర్యానికి పూర్వం లక్షలకొలది రూపాయలు అదరగొట్టి అధారపడేవనీ, ఇప్పుడు ప్రజలే వాటిని పోషించాలనీ మైసూరు గవర్నర్ ఒక ప్రసంగంలో అన్నారు.

చైనా బాంబు అణుధూళి

కనుగొన్నట్లు జపాన్ ప్రొఫెసర్ ప్రకటన

టోకియో, అక్టోబరు 19

అణుధార్మికధూళిని తానుకనుగొన్నట్లు ఉత్తర జపాన్‌లోని విగాటాచిత్వవిద్యాలయ ప్రొఫెసర్ ఒకరు నేడు విలేకరులకు చెప్పారు. ఈ ధూళి చైనా పరీక్షించిన మొదటి అణుబాంబుదై ఉంటుందని విశ్వసించబడుతున్నది.

గత రాత్రి స్థానిక మున్సిపల్ హాలు కప్పుమీద రెండు మీటర్ల ప్రాంతంనుండి ఈ ధూళిని సేకరించానని దీనిలో 80 వేల మైక్రో క్యూరీల రేడియో ధార్మిక అణుధూళి ఉన్నదని అయన చెప్పాడు

నిన్న నగరంలో కురిసిన వర్షంలో ఒక క్యూబిక్ సెంటిమీటరుకు 18 మైక్రో క్యూరీల రేడియో ధార్మిక అణుధూళి ఉన్నట్లు తాను కనుగొన్నానని కూడా అయన చెప్పాడు.

అణుధూళి దుష్ఫలితాల నివారణ చర్యలకు కమిటీ

చైనా అణుబాంబు విషధూళి దుష్ఫలితాల నివారణ చర్యలను పరిశీలించే నిమిత్తమై జపాను ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. జపాన్ రక్షణ సంస్థ మంత్రులూ ఆర్థిక శాఖ మంత్రులూ పరిశోధకులూ, పాంతేతులూ ఈ కమిటీలో సభ్యులుగా వుంటారు.

చైనా అణుబాంబు పాటవపరీక్ష జరపడాన్ని పురస్కరించుకొని ఈ కమిటీ నియమకం జరిగింది.

ఈ అణుబాంబు ప్రయోగంవల్ల వెదజల్లబడిన అణుధూళిని సేకరించే నిమిత్తం జపాన్ పైమానిక దళానికి చెందిన మూడు జెట్ విమానాలు నేటి ఉదయం మూడు దిశలుగా వెళ్ళాయి. రేడియో ధార్మికఅణుధూళిసేకరించి వుంటుందని భావించబడిన ఈ మూడుప్రాంతాలలోకి 18 వేల మీటర్ల ఎత్తుకు ప్రతినిత్యమూ మూడు జెట్‌విమానాలను పంపడానికి జపాన్ రక్షణ మంత్రిత్వశాఖ నిశ్చయించింది.

ఈ విమానాలు సేకరించిన అణుధూళిని పరీక్షించి వివేచన సమర్పించే నిమిత్తం దీనిని శాస్త్రీయ పరిశోధన సంస్థలకు అందజేస్తారు.

చైనాయావేనియం బాంబు పేల్చిందా లేక హైడ్రోజనియంబాంబు పేల్చిందా అన్న విషయం నిర్ధారణచేయడానికి ఈ అణుధార్మికధూళి పరిశోధన సహాయ పడుతుందని భావిస్తున్నారు

జపాన్ సోషలిస్టుల నిరసన

టోక్యో, అక్టోబరు 18

చైనా అణ్వస్త్ర పరీక్ష జరిపినందుకు జపాన్ సోషలిస్టుపార్టీ తన తీవ్ర ఆగ్రహంగాన్ని నిరసనను ప్రకటించింది. ఈ పార్టీ ప్రతినిధి వర్గం ఒకపత్రికా సమావేశంలో చైనాను పరిహసిస్తున్నది.

తాము అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందాన్ని పొందించేటందుకు ఒక అంతర్జాతీయ మహాసభను ఏర్పాటు చేయగలమని వారు ప్రకట

రిస్టువాచీ రు. 7-8-0 కే

మా తైను నిష్ఠంలో వాటర్ ప్రూఫ్. 17 జ్యూయల్సు, నిండు సెకండుగల వాచీ 10 సంవత్సరాల గ్యారంటీతో రు. 7-8-0 కే పొందండి. పోస్టేజి రు.1-8-0 అదనం. నచ్చకున్న పైకం వాపసు.

PRINCE & Co.,
Govt. Regd. No. 209
Tanuku. (W. G)

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి తాలూకా, ప్రగడవరం గ్రామ పంచాయితీలో జరుగబోవు పనులకు ఈ పంచాయితీలో కంట్రాక్టరుగా రిజిస్టరు చేయించుకొనవలయును. అట్లు కంట్రాక్టరుగా రిజిస్టరు చేయించుటకుగాను రు 25 లు ఫీజు కట్టవలసియున్నది. అట్లు ఫీజు కట్టనివారు పంచాయితీ పనులు చేయుటకు అర్హులుగారు. సదరు ఫీజులు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడరు.

[సం] ఎం. కోటేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయితీ, ప్రగడవరం.
చింతలపూడి తాలూకా, పశ్చిమ గోదావరిజిల్లా.

కాంగ్రెసుకు, కులమత తత్వ శక్తులకు వ్యతిరేకంగా కేరళలో ఐక్యసంఘటన

సుస్థిరమైన కమ్యూనిస్టుపార్టీ పునాదిపై ఇతర అభివృద్ధికర శక్తుల మధ్య ఐక్యతకై జరుగుతున్న కృషి: శ్రీ ఎస్.ఎ. డాంగే వివరణ

తిరువనంతపురం, అక్టోబరు 18

కేరళ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్ ఎ. డాంగే రాష్ట్రంలో నాల్గు రోజులపాటు పర్యటించి వచ్చిన పిమ్మట న్యూఏజ్ విలేకరికి ప్రత్యేక ఇంటర్వ్యూ యిచ్చారు. కమ్యూనిస్టుపార్టీ, యితర అభివృద్ధికర శక్తు లన్నింటిమధ్య ఐక్యత నిర్మించడానికి తగు కృషి చేస్తుందని కమ్యూనిస్టుపార్టీ అవలంబించిన ఎన్నికల విధానంపట్ల రోజు రోజుకు ప్రజామోదం వ్యక్తమౌతున్నదని శ్రీ డాంగే తెలియజేశారు.

"పార్టీపత్యులలో చెప్పుకోదగిన ఒక భాగం పోటీ పార్టీ వైపు ఉన్న కేరళ రాష్ట్రంలో నేను నాల్గురోజులపాటు ఇటీవల పర్యటించి నాల్గుసభలలో పాల్గొన్నాను. ఈ పర్యటనను బట్టి కేరళలోని గ్రామిక ప్రజలలోను, మేధావి వర్గం వారిలో సహా భారత కమ్యూనిస్టుపార్టీకి సుస్థిరమైన పునాది ఉందని నాకు పూర్తి నమ్మకం కల్గింది. కష్ట జీవుల కోర్కెల సాధనకు కమ్యూనిస్టుపార్టీ అనుసరించుతున్న విధానం సరియైనదేనన్న విషయం జూలై 31 వ తేదీన కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కేరళ శాఖ కలిసి జరిపిన ఐక్య కార్యాచరణను బట్టి విర్గాణ అవుతూంది. అంతేకాక కేరళలో అధికధరలు ఆహార కొరతలనమస్యాపరిష్కారంలో కమ్యూనిస్టుపార్టీ ఎ.ఐ.టి.యు.సి. ప్రజల శ్రేణిలో నిలబడి పోరాడుతున్న దానినిబట్టి విదితమౌతూంది. ఇటీవల కొచ్చిన్ రేవు కార్మికుల సమ్మెను ఎ. ఐ. టి. యు. సి. నాయకులు నడిపించిన విధానం, పెట్టుబడిదారులనియ్యం అమ్మాలనే తమ కోర్కెను సాధించుకున్న విధానంబట్టికూడా ఇది సరియైన మార్గంలోనే ముందుకు సాగుతున్న విషయం స్పష్టమవుతుంది.

తమ కోర్కెల సాధనకు ప్రభుత్వం తన విధానాలు మార్చుకునేటట్లు చేయడానికి, ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేటట్లు చేయడానికి కొచ్చిన్ రేవు కార్మికులు చూపిన ఆదర్శాన్ని యితరచోట్ల కార్మికులు, కష్ట జీవులు కూడా అనుసరించవలసి ఉంటుంది.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నమూనా రేషనింగ్ ప్రవేశపెడతామని ప్రకటించారు. దొంగనిల్వదారులనుండి ఆహార ధాన్యాల వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొని ప్రజాస్వామిక పక్షాల సహకారంతో ఆహార ధాన్యాల బోకు వ్యాపారాన్ని నిర్వహించితే వస్తుత ఆహార సంక్షోభాన్ని కొంతవరకైనా పరిష్కరించవచ్చు. కాని ఈ సంక్షోభాన్ని పూర్తిగా పరిష్కరించాలంటే, దొంగ వర్తకులకు దొంగ నిల్వదారులకూ డబ్బు మదుపు పెట్టే బ్యాంకులను స్వాధీనం చేసుకోవాలి.

ఆహార అధికోత్పత్తి జరగాలంటే గ్రామీణ భూస్వామ్య వర్గాలపై త్రిముఖమైన పోరాటం ప్రారంభించాలి. (1) భూమిచున్ని నందించే కౌలుదారుల వస్తుత మక్తాధారాన్ని తగ్గించాలి. (2) అతనికి మంచిరకం ఎరువులను, విత్తనాలను సబ్సిడీ రూపంలో యివ్వాలి. (3) సహకార వ్యవసాయ క్షేత్రాలను ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను పెద్దయెత్తున నెలకొల్పాలి.

ప్రస్తుతం సాగుకు లాయకైన అంటే భూమి 4 కోట్ల 50 లక్షల ఎకరాలుంటే దీంట్లో కనీసం 30 లక్షల ఎకరాల భూమిని నూరు గడ్డ వలె పెద్ద పెద్ద ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల ద్వారా సాగులోనికి తీసుకొనివస్తే మనం ఆహార ధాన్యాలకు ఇతర దేశాలపై ఆధారపడి ఉండవలసిన అవసరం తప్పుతుంది. భారతదేశంలో 100 సూరత్‌గడ్‌లను తాను నెలకొల్పగల్గితే భారతదేశ ఆహారసమస్య ఉ య ప్రదంగా పరిష్కారమవుతుందన్నది నెహ్రూ కన్నకల!

అందుచేత గ్రామికప్రజలు, అన్ని ప్రజాస్వామికపార్టీలు ఐక్యమై ప్రజలకు ఆహారాన్ని అందించేందుకు రంగంలో దిగాలి. నమూనా రేషనింగ్‌ను ప్రవేశపెడతామని ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రజలలో ఎట్టి ఆత్మవిశ్వాసాన్ని కల్గించలేదు.

దోకు వర్తకులు తమకు ఉచ్చవచ్చిన రీతిలో అమ్మడానికి అవకాశం యిస్తే విరంకుతోద్యోగులద్వారానే రేషనింగ్‌ను అమలు జరుపబూనుకుంటే, ఈ విరంకుతోద్యోగులపై దోకువర్తకులవత్తిడి వి. ప్రభావాన్ని అదే విధంగా సాగనిస్తే, ప్రజాస్వామికశక్తులు మెజారిటీ వహించి రంగంలో లేకపోతే ప్రజలకు తిండి గింజలు సక్రమంగా అందుతాయనే గ్యారంటీ ఏమీ లేదు."

కేరళలో పరిస్థితి

కేరళలో రాజకీయ పరిస్థితిని వివరించుతూ శ్రీ డాంగే ఇలా అన్నారు:

వివిధ రాజకీయ గ్రూపులు, పార్టీల మధ్య ప్రజలు విడివడివున్నారు. "వస్తుతానికి అయా పార్టీలపట్ల విశ్వాసం ప్రదర్శించే విషయంలో ప్రజలలో పెద్ద గందరగోళం కనుపిస్తుంది. ఎన్నికల వ్యూహంపట్ల తమ వైఖరిని వివరించడంతోనే ప్రజలు వివిధపార్టీల పట్ల తమ అభిప్రాయాలను ఏర్పరచుకుంటారు.

కేరళలో తిరిగి కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రాకుండాచేయడానికి కమ్యూనిస్టుపార్టీ పాటుపడుతుందనీ అయితే అదే సమయంలో అందుకు ఏ అభివృద్ధి నిరోధకపార్టీతోను కుల మత వర్గాలతోను చేతుడాకలవనని స్పష్టంచేశాను. ఏవో కొన్నిసీట్లు రాబట్టుకోడానికైనా పరోక్షంగా కూడా ముస్లింలీగ్‌తో కాని, తిరుగుబాటు కాంగ్రెస్ వాదులతోగాని ఎట్టి పొత్తు ఏర్పరచుకోబోమని స్పష్టం చేశాను. వివిధ అభివృద్ధికర శక్తులను, ప్రజాస్వామిక పక్షాలను, వ్యక్తులను అంగీకృత కనీస కార్యక్రమ ప్రాతిపదికపై ఏకతాటిపై తీసుకు రావడానికి కమ్యూనిస్టుపార్టీ కృషిచేస్తుందని తెలియజేశాను.

నేను ఎక్కడికి వెళ్ళినా, మా ఎన్నికల మంత్రాలను, సూత్రాలను ప్రజలు ఎక్కువ సంఖ్యలో బలపరచుతున్న విషయం స్పష్టంగా కనపడింది. ఇటువంటి వైఖరివ్వారానే అభివృద్ధికరశక్తులను సమీకరించడం, ఐక్యపరచడం సాధ్యం. ఇటువంటివైఖరి ప్రాతిపదికపైననే కాంగ్రెస్‌ను ఓడించి అంతకంటే ఉత్తమ పరిపాలనను ఏర్పర్చడానికి వీలవుతుంది.

ఏడిద రాఘవమ్మ మృతి

పామర్రకోట, అక్టోబరు 18

శ్రీమతి ఏడిది రాఘవమ్మగారు ఈ నెల 15 న కన్నుమూసినారు. 1948-51 మధ్య కమ్యూనిస్టుపార్టీపై సాగిన నిర్బంధ దినములలో వీరు అనేకమంది కమ్యూనిస్టు నాయకులకు, కార్యకర్తలకు రక్షణ, ఆశ్రయం, పోషణ యిచ్చి ఉన్నారు.

1944 లో వీరికి కమ్యూనిస్టుపార్టీతో పరిచయం ఏర్పడిన నాటినుండీ యీ యిరవై సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీకి, ప్రజాఉద్యమాలకు సహాయ పానుభూతులతో ఉన్నారు.

"ప్రణాళిక - సామాన్య మానవుని దృక్కోణం"

వి.కె.ఆర్.వి. రావు వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 18

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో జీవితావసర వస్తువుల ఉత్పత్తికి, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి అధికతర ప్రాముఖ్య మివ్వాలని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డా. వి. కె. ఆర్. వి. రావు నేడిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

"ప్రణాళిక - సామాన్య మానవుని దృష్టి" అనే అంశంపై ప్రసంగిస్తూ, ప్రణాళిక పెట్టబడిని గురించి సామాన్య మానవు డేమాత్రం పట్టించుకోడని, ప్రణాళికా పరిణామాలైన, తన జీవితస్థాయి అభివృద్ధి చెందటంపైన అతడు ఎక్కువగా తన దృష్టిని కేంద్రీకరిస్తాడని శ్రీ వి. కె. ఆర్. వి. రావు అన్నారు.

ఇప్పటికే జీవనధారతో క్రుంగిపోతున్న సామాన్య మానవునిపై ప్రణాళిక ద్వారా విధింపనలను, పెత్తనాన్ని రుద్ద కూడదని ఆయన అన్నారు. సామాన్య మానవుడిపై ఇప్పటికే కావలసినంత పన్నులభారం మోపబడింది. ఇంకా అదనంగా పన్నుల భారాన్ని మోయటానికి సామాన్య మానవుడు సిద్ధంగా లేడు. అతని ఆదాయాన్ని ఏ మాత్రం తగ్గించటానికి ప్రయత్నం చేయకూడదు. దేశంలోని ప్రజానీకం విదేశ సహాయంపై ఆధారపడటానికి అసమ్మతి తెలుపుతుందని డా॥ రావు తెల్పారు.

సంపన్న గృహస్థులపై అదనంగా పన్నులు వేయటంద్వారా అవసరమైన ధనాన్ని సేకరించాలని, అనవసరమైన ఖర్చులను తగ్గించాలని ప్రభుత్వ పరిశ్రమల నిర్వహణలో పాపర్యాన్ని పెంచాలని దేశంలోని ప్రజలు కోరుతున్నారని డా॥ రావు అన్నారు.

పై విషయాల దృష్ట్యా, జాగ్రత్తగా ప్రణాళికను తయారు చేయటం, ఆర్థికంగా ఏది ఎంత ప్రాధాన్యమో గుర్తించి పాటించటం, మానవ శక్తిని సద్వినియోగం చేయటం, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించటం, ప్రభుత్వ పరిశ్రమలను విస్తృతపరచటం, దాదా అవసరమని డా. వి. కె. ఆర్. వి. రావు తన ప్రసంగంలో తెల్పారు.

రుమేనియా, ఈజిప్టు సంయుక్త ఆర్థికకమిటీ

కైరో, అక్టోబరు 18

ఈజిప్టు, రుమేనియా దేశాలు ఒక సంయుక్త ఆర్థిక సమితిని ఏర్పరచబోతున్నట్లు ఈ ఉభయ దేశాలనే తిక్కడ విడుదల చేసిన ఒక సంయుక్తప్రకటనలో తెలియజేశాయి.

రుమేనియా ప్రధాన మంత్రి మారర్ ఈజిప్టులో మూడురోజులు జరిపిన పర్యటనను పురస్కరించుకొని ఈ సంయుక్త ప్రకటన వెలువరించింది

ఈ సంయుక్త ప్రకటనలో ఇలా వుంది:

ఉభయదేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక, శాస్త్రీయ సంబంధాలు అభివృద్ధి చెందడం కన్న ఉభయదేశప్రధానులూ పంచుకున్న ప్రకటించారు అంతేగాక ఈ ఉభయ దేశాల మధ్య పరస్పర సహాయసహకారాలను విస్తృతంచేసే దృష్టితో ఒక సంయుక్త ఆర్థిక కమిటీని నెలకొల్పడానికి నిశ్చయించారు. ఈ కమిటీకి ఉభయదేశ ప్రధానులూ అధ్యక్షత వహిస్తారు. ఈ కమిటీ సమావేశం ఒక పర్యాయం బుఖారెస్టులో జరిగితే మరొక పర్యాయం కైరోలో జరుగుతుంది

పోప్ పాల్ భారతయాత్ర

వాటికన్‌సిటీ, అక్టోబరు 18

వచ్చే మాసాంతంలో ప్రారంభమయ్యే అంతర్జాతీయ క్రైస్తవ మహాసభలకు హాజరయ్యే నిమిత్తం పోప్‌పాల్ భారత దేశానికి రానున్నాడు.

ఈ విషయాన్ని ఆయన నేడిక్కడ ప్రకటించారు. భారతదేశం రావడ మంతటి దూరయాత్రను పోప్ మున్నెన్నడూ చేయలేదు.

బొంబాయిలో అంతర్జాతీయ క్రైస్తవ మహాసభలు నవంబరు 28 డిశంబరు 8 వ తేదీల మధ్య జరుగుతాయి.

మల్కాపూర్‌లో రెండు ముఠాల మధ్య కొట్లాట జరిగి 14 మంది గాయపడ్డారు.

• • •

గుజరాత్‌లో కంజరివద్ద ఏడంతస్థుల వళ గ్రామం ప్యాక్టరీకి ప్రధాని శ్రీ శాస్త్రి 31 వ తేదీని ప్రారంభోత్సవం చేస్తారు.

కైరో సభ

(2 వ పేజీ తరువాయి)

దాలంటే ఇంతవరకూ అనుసరించిన విధానాన్ని మార్చుకోవాలి. అమెరికను సేనలు తిష్ఠవేసి, ఆక్రమించుకున్నోర్చోడాన్ని చూడనట్లింతవరకు ఉపేక్షించింది. ఇప్పుడైనా కళ్ళు తెరవాలి దక్షిణ వియత్నాం నుంచి అమెరికా తన సేనల్ని తొలగించాలని కైరోసమావేశంతీర్మానించింది. తానుఆమోదం తెలిపిన ఈ నిర్ణయం అమలు జరిగేటట్లు చేయడానికై భారత ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

• అదే విధంగా క్యూబా, కాంగో, నైజీరియా సమస్యల విషయమై ఇతరులకోసం ఆగకుండా భారతదేశం దారవ తీసుకోవాలి. కైరో నిర్ణయాలకు అనుగుణంగా దారవతో, ధైర్యంగా ముందడుగు వేయాలి. అమెరికను సామ్రాజ్యవాదంయొక్క కుట్రలను వ్యతిరేకించడంలో తటపటాయింపు చూపడం మన విదేశాంగ విధానాన్ని ఇబ్బందులకు గురి చేస్తూంది. అది కైరో ఉత్తేజానికి వ్యతిరేకం. దాన్ని మార్చుకోవాలి.

కైరో ఉత్తేజాన్ని కార్యరూపంలోకి తేవాలనే కోరికపై అంటే భారత విదేశాంగ విధికి బలవర్ధకంగా దాని సామ్రాజ్య వ్యతిరేకతకు నైతికాన్ని కలిగించే విధంగా ప్రజాతంత్రోద్యమం ఆశేష ప్రజానీకాన్ని సమీకరించాలి. అప్పుడే దానిని సామ్రాజ్యవాదులు, దేశీయ అభివృద్ధి నిరోధకులు, వైనా విదేశీవాదులు, వారి సహచరులు దాడుల నుంచి కాపాడ గలుగుతాము.

ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ 75 జన్మదినం నవంబరు 14 తేదీ నుంచి న్యూఢిల్లీలో జరగబోయే "శాంతి సహకారాలకై ప్రపంచ మహాసభ"కు ఎంతో ప్రాముఖ్యం వుంది. కైరో మహాసభ ప్రకటనను "శాంతి సహకారాల కార్యక్రమం"-అని పూర్తిగా ఏదో యాదృచ్ఛికంగా అన్నది కాదు. ప్రకటన పేరుతోనే ఈ రెండు ప్రధాన సమస్యలూ ప్రత్యేకించి పేర్కొనడం ఆ రెండూ నేడు మానవ జాతి కెంత అత్యవసరమైనవో తెలుపుతుంది. న్యూఢిల్లీలో జరగనున్న మహాసభ పేరుతో కూడ ఈ రెండు విషయాలనే పేర్కొనడం ఆ మహాసభ విషయానికి సూచకం.

నవంబరులో జరిగే ప్రపంచ మహాసభ కైరోలో తీసుకొన్న వివిధ నిర్ణయాలను పూర్తిగా ఆమోదిస్తుందనీ. అవసరమైనచోట్ల నల్లా వానికి ప్రత్యామ్నాయాలూ, పోరాటాలూ రూపంలో నిరిష్టమైన రూపమూ, ఆకారమూ ఇచ్చి వానిని ఇంకా ముందుకు కొనిపోగలదనీ నమ్మవచ్చును.

కైరో ఉత్తేజాన్ని ప్రపంచం అంతా అలవరచ గలదు. అలవరచాలి. ఆ అవకాశాన్ని న్యూఢిల్లీ సమావేశం కలిగిస్తుంది.

కైరో సమావేశం వెనువెంటనే జరుగుతున్న ఈ ప్రపంచ మహాసభతో న్యూఢిల్లీ మళ్ళీ ఇకోమారు సామ్రాజ్యవాద, యుద్ధ వ్యతిరేక పోరాటాలకు కేంద్రం కావాలి. జాతీయ స్వాతంత్ర్యం కోసమూ, శాంతి కోసమూ పోరాడే యోధులందరకూ కాణాచి కావాలి. అలాంటి గమ్యంతోనే భారతదేశపు ప్రజాతంత్రోద్యమమూ, శాంతి ఉద్యమమూ ఎంతో పట్టుదలతో పోరాటాలు సాగించాయి.

—న్యూఏజ్, అక్టోబరు 18



ప్రతి గుటకలో



దీని నిషాయొక్క ఆనందమును పొందండి

ఎల్లప్పుడు దీనినే త్రాగండి...

బీహైవ్ బ్రాండి

గత నూరు సంవత్సరముల నుండి ఫ్రాన్సులో ప్రజాదరణ పొందినది



తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స





పంపాదకవర్గం: కాట్రగడ్డ కాశీపాలరావు (అధ్యక్షులు) నీటుకూరు బలరామమూర్తి, తుమ్మల వేంకటరామయ్య. విశాలాంధ్ర విద్యానమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ కాశీపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడలో